# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక 201, | పేజీలు -12 | బుధవారం - 20 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


# ఈ నెల 28 నుంచే అమలుకు సన్నాహాలు

## 3 రకాలుగా సాగు భూముల విలువ సవరణ!

**ఎకరా ప్రభుత్వ విలువ రూ.1.75 లక్షల నుంచి రూ.2.75 లక్షలకు**

**ఓఆర్ఆర్ లోపల కనిష్ఠంగా రూ.15 లక్షలు**

**అపార్టుమెంట్లలో చదరపు అడుగు రూ.6 వేలు**



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూముల ప్రభుత్వ విలువను మూడు రకాలుగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాలు, జాతీయ, ప్రధాన రహదారులు, మండల కేంద్రాలు, పట్టణాలకు సమీపంలోని భూముల విలువను సవరించనున్నారు. బాహ్య వలయ రహదారి(ఓఆర్ఆర్) లోపల ప్రాంతాల్లో బహిరంగ ధరలకు, మార్కెట్ విలువకు అంతరం భారీగా ఉంది. దీంతో స్థానిక పరిస్థితులను బట్టి మార్కెట్ విలువను సవరించాలని అంచనాకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వచ్చినట్లు తెలిసింది. మొత్తంగా సాగు, సాగేతర, స్థిరాస్తుల విలువ 50% వరకు సవరించనున్నట్లు తెలిసింది. ఈ నెల 28 నుంచి కొత్త ధరలను అమల్లోకి తీసుకురావాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించినట్లు సమాచారం. కొద్దిరోజులుగా ఈ విషయంపై శాఖ కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతు యంత్రాంగంతో కసరత్తు చేస్తున్నారు. సోమవారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలపై ఒకేసారి ఎక్కువ మొత్తం భారంపడకుండా మిగతా..2లో



# తెలంగాణలో భానుడి భగభగలు

## ప్రజలకు బిగ్ అలర్ట్

- 45 డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి
- వడగాడ్పులు ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశమున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న వారం రోజులపాటు గరిష్ట



## నెలరోజుల పాటు తెలంగాణ రక్షణ సేన జెండా పండగ

పార్టీ జెండా గద్దె నమూనాను ఆవిష్కరిస్తున్న కవిత

ఈ నెల 20 నుంచి జూన్ 20 వరకు నెలరోజుల పాటు జెండా పండగ నిర్వహించాలిమిగతా..2లో

# విశాఖను ఏఐ, డేటా సెంటర్ల హబ్‌గా అభివృద్ధి చేసే ప్రణాళిక

## డేటా సెంటర్ల చుట్టూ పూర్తిస్థాయి తయారీ ఎకోసిస్టమ్ నిర్మాణం

**న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో ఏపీని నమ్మకమైన భాగస్వామిగా నిలుపుతాం: ఢిల్లీలో మంత్రి లోకేష్**

**ఢిల్లీలో 'యూఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ మిషన్ టు ఇండియా" సదస్సు**

**పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం**

**అమెరికా-భారత్ అణుశక్తి సహకారంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందన్న లోకేష్**




అమరావతి: భవిష్యత్ అణు ఇంధన (న్యూక్లియర్ ఎనర్జీ) ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్‌ను నమ్మకమైన ప్రపంచ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్న మిగతా..2లో

## అదానీకి భారీ ఊరట.. అమెరికాలో కేసులన్నీ క్లోజ్

గౌతమ్ అదానీ, సాగర్ అదానీలపై కేసులు రద్దు




మళ్లీ కేసే వేయడానికి వీల్లేకుండా కొట్టివేత

ఆధారాలు, యూఎస్‌కు సంబంధాలు లేవని వెల్లడి

సివిల్ కేసుల కోసం 18 మిలియన్ డాలర్లు చెల్లించిన అదానీలు

## కాలిఫోర్నియా మసీదు వద్ద దారుణం.. ముగ్గురిని చంపి, ఆత్మహత్య చేసుకున్న టీనేజర్లు



కాలిఫోర్నియాలోని ఇస్లామిక్ సెంటర్ వద్ద కాల్పులు

సెక్యూరిటీ గార్డు సహా ముగ్గురు మృతి

దాడికి పాల్పడిన ఇద్దరు టీనేజర్లు ఆత్మహత్య

విద్వేషపూరిత దాడిగా పోలీసుల అనుమానం

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపు రేఖలు మార్చడమే మా లక్ష్యం

### నిర్దేశిత లక్ష్యంలోగా మావోయిస్టులను నిర్మూలించాం

**మావోయిస్టులను నిర్మూలించడంలో తెలంగాణ పోలీస్ అధికారులు కీలకంగా వ్యవహరించారు**

**కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడి**

**యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్‌లో పాల్గొన్న అధికారులకు సత్కారం**



హైదరాబాద్: రాబోయే ఐదేళ్లలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల రూపురేఖలు మార్చడం తమ తదుపరి లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. నిర్దేశిత లక్ష్యం 2026 మార్చి 31లోగా దేశంలో మిగతా..2లో

## 'అమ్మ' క్యాంటీన్లను ఆధునికీకరించాలని సీఎం విజయ్ ఆదేశాలు

క్యాంటీన్ల మౌలిక సదుపాయాలను, ఆహార పదార్థాల నాణ్యతను పెంచాలని ఆదేశం

ఆహార నాణ్యత, రుచి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని తన దృష్టికి వచ్చినట్లు వెల్లడి

ప్రజలకు రుచికరమైన భోజనం అందేలా చూడాలన్న విజయ్



తమిళనాడు : అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన 'అమ్మ క్యాంటీన్ల'ను రాష్ట్రవ్యాప్తంగా ఆధునికీకరించాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ సోమవారం ఆదేశించారు. క్యాంటీన్ల మౌలిక సదుపాయాలను, ఆహార పదార్థాల మిగతా..2లో

## వాహనదారులకు షాక్.. మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

సగటున లీటర్‌పై 90 పైసలు పెంపు



అంతర్జాతీయ మార్కెట్లో 100 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్

హైదరాబాద్‌లో 99 పైసలు పెరిగి రూ.111.88కి చేరిన పెట్రోల్

ఢిల్లీలో రూ.98.64, ముంబయిలో రూ.107.59కి చేరిన పెట్రోల్



## ఏపీలో 16,000 ఇ-సైకిళ్లు..

### ఉద్యమంగా మార్చాలన్న సీఎం చంద్రబాబు

- ఏపీలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని ఉద్యమంగా మార్చే యోచన
- స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాలకు 16,000 ఇ-సైకిళ్లు
- ఈవీ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సులువైన రుణాల కోసం ప్రత్యేక ఎస్పీవీ ఏర్పాటుకు నిర్ణయం
- ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామన్న ప్రభుత్వం




## జూన్ 15 నుంచి ఏపీలో ఎస్ఐఆర్ జరుగుతుందన్న సజ్జల

- ఏపీలో 'ఎస్ఐఆర్'.. అలర్ట్ గా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు సజ్జల ఆదేశం
- అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచన
- సమర్థవంతంగా పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వెల్లడి

# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన

- 40 వేల మందితో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్.. సీఎంతో మాట్లాడడంపై ఉద్యోగుల హర్షం
- అవినీతి రహిత పారదర్శక పాలన అందించాలి
- వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి



అమరావతి: సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఒకే బృందంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి మిగతా..2లో

## మే 21 నుండి 26 వరకు విప్లవ శిఖరం కామ్రేడ్ జెన్ను స్మారక సభలను జయప్రదం చేయండి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 19. (లోకల్ గైడ్).సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జలగం జనార్ధన్ ఐదవ వర్ధంతి సందర్భంగా మే 21నుండి 26 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని, 26న నకిరేకల్ పట్టణంలో నక్సలిజం బి దాని ప్రాధాన్యత అనే అంశంపై స్మారక ఉపన్యాసభ ఉంటుందనీ పీ ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, ఏ ఐ కె ఎం యస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి లు పిలుపునిచ్చారు.నార్కట్ పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో సభ కరపత్రాలు ఉపాధి కూలీలతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ జెన్ను భాయ్ విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాలను, హేతువాదాన్ని అలవర్చుకొని విప్లవ కమ్యూనిస్టు పార్టీ లో చేరి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి పోలీస్ అక్రమ కేసులను, జైలు నిర్బంధాలను ఎదుర్కొని తన చివరి శ్వాస వదిలే వరకు ఈ వ్యవస్థ మారాలని పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆయన అందించిన పోరాట స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాడాల్సిన కర్తవ్యాలను రూపొందించుకొని ఉద్యమించాలన్నారు. నేడు మోడీ ప్రభుత్వం నక్సలైట్లను నిర్మూలించాలని తహతహలాడుతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి తీవ్ర వ్యతిరేకమైనదని, భిన్న రాజకీయాలు కలిగినటువంటి విప్లవకారులను అంతమొందించాలని చట్ట విరుద్ధంగా వ్యవహరించటం మూర్ఖత్వమని అన్నారు.ఈ వ్యవస్థలో అసమానతలు ఉన్నంతకాలం నక్సలిజం సమస్య ఈ ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారుతుందని, పాలకుల పునాదులు కదులుతాయని వాళ్ళని నిర్మూలించాలని అనుకోవడం అవివేకం అన్నారు. నేడున్న ఈ వ్యవస్థ యొక్క స్వరూప, స్వభావాలను అర్థం చేసుకున్నప్పుడు ఈ దేశానికి నక్సలిజం అవసరం ఉన్నదా లేదా అనేది చర్చనీయాంశంగా మారుతున్న నేపథ్యంలో నక్సలైట్లు నిర్మూలించబడ్డారని పాలకులు చెబుతున్నపుడు జెన్ను సార్ ఐదో వర్ధంతి సందర్భంగా నక్సలిజం బి దాని ప్రాధాన్యత అనే అంశంపై సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో సిపిఐ (ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ ముఖ్య అతిథిలు గా హాజరై మాట్లాడతారని కావున వివిధ వర్గాల ప్రజలు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు ప్రజాసామికవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్యనారాయణ, దండేంపల్లి చంద్రయ్య, జయలక్ష్మి, పద్మ, సుశీల, బాలమణి, చంద్రయ్య, గాలి సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులకై, సమస్యలను పరిష్కరించాలని నిరంతరం కృషి చేసిన త్యాగధనుడు

**పుచ్చలపల్లి సుందరయ్య.సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం. తుమ్మల వీరారెడ్డి.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మే 19. (లోకల్ గైడ్).దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసిన త్యాగధనుడని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయం దొడ్డి కొమరయ్య భవన్ లో పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు చర్యలు ప్రజలు చేయాలని నేను మాత్రం విలాసాలకు పోతానని చెప్పారు. పొదుపు చర్యలు అంటే దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉండాలన్నారు. పేదలను దోచి అంబానీ ఆదానీలకు కట్టబెట్టడాన్ని తప్పుపట్టారు. కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దారా దత్తం చేస్తున్నారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. భూమి కోసం,భుక్తి కోసం,పేద ప్రజల విముక్తి కోసం తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ రైతాంగ సాయుధ పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య అగ్ర భాగాన ఉండి సాయుధ పోరాటాన్ని నడిపారని అన్నారు.వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య ప్రజల కోసం తనకు వారసత్వంగా వచ్చిన వందలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి ఇచ్చి, జీవితాంతం నిరాడంబర జీవితాన్ని గడిపారని కొనియాడారు.1934 వ సంవత్సరంలో తన సొంత గ్రామం నెల్లూరు జిల్లా కొవ్వూరు తాలూకా అలగానిపాడులో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాన్ని నడిపిన మహా యోధుడు సుందరయ్య అని అన్నారు.పార్లమెంటుకు,శాసనసభకు సైకిల్ పై వెళ్లే వారన్నారు.సమాజమే నా పిల్లలు అనుకుని తాను కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన సేవలను గుర్తు చేశారు.చట్టసభలకు వన్నెతెచ్చిన మహానేత సుందరయ్య అని,ఆయన పార్లమెంటు,అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ,ఆదర్శ నేతగా ఉంటూ,ప్రతిపక్ష,అధికార పక్ష నేతల మన్ననలు పొందారని అన్నారు.నేడు ఎంతోమంది రాజకీయ నాయకులు తమ వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తున్నారని,విలువలను మరిచి అక్రమ సంపాదనకు, పదవి వ్యామోహంతో డబ్బు కోసం పార్టీలు మార్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. నేటి యువత సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయసాధన కోసం కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, చినపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, కొండ అనురాధ, ఖమ్మంపాటి శంకర్, తుమ్మల పద్మ, రాజు, భీమ గాని గణేష్, నరసింహ, రవి, మధుసూదన్ రెడ్డి, సరోజ, రాజేష్, పరిపూర్ణాచారి, కొండ ఎంకన్న, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల పరిధిలో ఉన్న కలివేరు గ్రామపంచాయతీలో మంగళవారం 'ఆదికర్మ యోగి' కార్యక్రమంలో భాగంగా పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో స్థానిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాభివృద్ధికి పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. తదుపరి గ్రామంలోని ప్రతి వార్డును సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజల నుండి స్వయంగా తెలుసుకుని వాటిని ప్రత్యేకంగా లిఖితపూర్వకంగా నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలివేరు గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ పెద్దలు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చర్ల కేంద్రంలో 10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన నాయి బ్రాహ్మణ విద్యార్థులకు ఘన సన్మానం



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 2026, 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైన నాయి బ్రాహ్మణ విద్యార్థులకు చర్ల మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, మండల కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర నాయకులు మాధవరావు చేతుల మీదుగా, మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు శాలువాలు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ సలహాదారుడు శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు రమణ, మండల కోశాధికారులు చక్రవర్తి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాంబాబు, ఫిలిప్స్, ప్రసాదు, రమేష్, గౌరయ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మార్పులను సవరించాలి : సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



చర్ల : లోకల్ గైడ్ (ప్రతినిధి) :మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కొత్త మార్పులు తీసుకొస్తోందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ విమర్శించారు. మంగళవారం మండలంలో ఉపాధి హామీ పథకంలో ఎదురవుతున్న సమస్యలపై సర్వే నిర్వహించి, ఏపీఓ సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ముసలి సతీష్ మాట్లాడుతూ, గతంలో ఉన్న 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచినప్పటికీ, ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఉదయం, సాయంత్రం ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని నిబంధన విధించడం సరైంది కాదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సరిగా లేకపోవడంతో ఫోటోలు అప్లోడ్ కాక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తన నిధుల వాటాను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపడం వల్ల కార్మికులకు ఇబ్బందులు పెరుగుతున్నాయని ఆరోపించారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక కార్మికులు ఎండల్లో టెంట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, తాగునీరు, వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో లేవని అన్నారు. 15 రోజుల్లో కూలి చెల్లిస్తామని చెప్పినా, గత సంవత్సరం పెండింగ్ బిల్లులు ఇప్పటికీ విడుదల కాలేదని పేర్కొన్నారు. కొత్త నిబంధనల వల్ల ఏజెన్సీ ప్రాంత కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వాటాను తగ్గించి నేరుగా కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఫోటో తప్పనిసరి నిబంధనను సడలించాలని, ఎన్ఎంఎంఎస్ యాప్‌ను తొలగించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే రైతులకు కూడా మేలు జరుగుతుందని ముసలి సతీష్ పేర్కొన్నారు.

## కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం




భద్రాద్రి జిల్లా, బూర్గంపాడు : లోకల్ గైడ్ (ప్రతినిధి) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 14వ వార్డులో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడంతో పాటు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి వార్డు మెంబర్ కొమరం సావిత్రి వినతిపత్రం అందజేశారు. మంగళవారం సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ నాయకత్వంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వార్డు మెంబర్ కొమరం సావిత్రి ఎమ్మెల్యేకు సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి, ఎలక్ట్రికల్ ఏఈ ఉపేందర్‌కు ఎస్టిమేషన్ సిద్ధం చేసి నివేదిక అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోటా నిధుల నుండి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు సావిత్రి పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, కృషి చేసిన సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ కి వార్డు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వారాల వేణు, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, నాయకులు ఇంగువ రమేష్, మారం వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, సీపీఐ నేత పేరాల శ్రీనివాస్, దామెర ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆజ్ కరో అభీ కరో" కార్యక్రమంతో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని మహిళా కాంగ్రెస్ డిమాండ్

**మహిళలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే : తోట దేవి ప్రసన్న**




కొత్తగూడెం : లోకల్ గైడ్ : మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో "ఆజ్ కరో అభీ కరో" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలోనే దేశానికి మహిళ ప్రధానమంత్రి, మహిళ రాష్ట్రపతి లభించారని, అనేక మంది మహిళలకు మంత్రి పదవులు కల్పించిందని గుర్తుచేశారు. 2023లో అమలులోకి వచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం వెనుక బీజేపీ ప్రభుత్వ ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లుతో మహిళా రిజర్వేషన్ బిల్లును అనుసంధానం చేయడం ద్వారా అమలును ఆలస్యం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ పట్ల బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అందుకే అమలు విషయంలో మీనమేషాలు లెక్కపెడుతోందని ఆరోపించారు. మహిళా బిల్లును తక్షణమే అమలు చేయాలనే లక్ష్యంతో అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా పోస్టు కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. మహిళా రిజర్వేషన్‌తో పాటు డీలిమిటేషన్‌లో బీసీ మహిళలకు కూడా తగిన ప్రాధాన్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సంకేతాలు పంపించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వివరించారు. తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో "మహిళా రిజర్వేషన్ బిల్ -- ఆజ్ కరో అభీ కరో" నినాదంతో పోస్టు కార్డుల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్, మండల, గ్రామ, వార్డు, డివిజన్ స్థాయి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపాడు : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో లబ్ధిదారులు భూక్య అరుణ, తేజావత్ జానకి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహాలను పరిశీలించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా సొంతింటి కలను నెరవేర్చడం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతుల వరి ధాన్యం రవాణా సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ములుగు డీ ఎస్ పీ రవీందర్




ములుగు : లోకల్ గైడ్ :ములుగు జిల్లాలో యాసంగి పంటగా రైతులు పండించిన వరి ధాన్యం రవాణాలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ములుగు డీఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో నిర్వహించిన ఈ సమావేశంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొన్నారు. జిల్లాలో వరి ధాన్యం రవాణాకు లారీల కొరత ఏర్పడడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు ఎలాంటి ఆటంకం లేకుండా తరలించే విధంగా, అలాగే రైస్ మిల్లుల్లో త్వరితగతిన అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు, లారీ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు పౌర సరఫరాల శాఖ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి 'ఫ్యూచర్ ఎక్స్5' కార్యక్రమం

**-భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు విద్యార్థులను సిద్ధం చేసే గీతం ప్రత్యేక శిక్షణలు**




పఠాన్ చేరు, మే 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన జ్ఞానం, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు 'ఫ్యూచర్ ఎక్స్5' పేరుతో ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శ్రేణిని ప్రారంభించింది. గీతంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి అభివృద్ధి డైరెక్టరేట్ పరిధిలోని శిక్షణ, సామర్థ్య వికాస విభాగం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, ప్రాజెక్టు నిర్వహణ, క్వాంటం కంప్యూటింగ్, కార్పొరేట్ సిద్ధత, నైతిక హ్యాకింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో అనుభవజ్ఞులైన నిపుణులను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా విద్యా రంగం, పరిశ్రమల అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మే 23 నుంచి జూన్ 6 వరకు నిర్వహించనున్న ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రతి వారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతికతలపై ఆచరణాత్మక అవగాహన పొందడంతో పాటు ప్రముఖ సంస్థల నిపుణులతో ప్రత్యక్షంగా సంభాషించే అవకాశం పొందుతారని చెప్పారు. అలాగే ప్రస్తుత మార్కెట్ ధోరణులను అర్థం చేసుకుని తమ వృత్తి, ఉద్యోగ అవకాశాలకు మరింతగా సిద్ధమవుతారని డాక్టర్ రోజీనా వివరించారు. మే 23న వినియోగదారుల సంబంధాల నిర్వహణ, ప్రాజెక్టు నిర్వహణ అంశాలపై విల్‌కామ్ సంస్థ డెలివరీ మేనేజర్ శశిధర్ కొండూరి అవగాహన కల్పిస్తారని తెలిపారు. మే 30న క్వాంటం కంప్యూటింగ్, భద్రత అంశాలపై ఈవై సంస్థ డైరెక్టర్ మూర్తి పరవశివం ప్రసంగిస్తారని చెప్పారు. మే 31న కార్పొరేట్ సంస్కృతి అవగాహన, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉత్పాదకత, స్వీయ ప్రతిభ ప్రదర్శన అంశాలపై ఎంఎక్స్4 భాగస్వామి, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గురుసిద్ధయ్య శిక్షణ ఇస్తారని వెల్లడించారు. జూన్ 6న నైతిక హ్యాకింగ్ అంశాన్ని లిబరల్ సెక్యూరిటీ వ్యవస్థాపకుడు సుజయ్ గంకిడి వివరించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు పరిశ్రమల ధోరణులను తెలుసుకోవడానికి, తమ వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి, కొత్త ఉద్యోగ అవకాశాలకు సిద్ధమవడానికి ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రోజీనా మాథ్యూ సూచించారు.

## తెలంగాణలో కొత్త పోలీసింగ్‌కు శ్రీకారం

**-డ్రగ్స్, సైబర్ నేరాలు, అవినీతిపై కఠిన చర్యలు..డీజీపీ సీవీ ఆనంద్**



హైదరాబాద్, మే 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్రంలో ఇకపై మరింత సమర్థవంతమైన, ప్రజలకు చేరువైన పోలీసింగ్ అమలు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడమే కాకుండా చట్ట అమలులో కఠినత కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని డీజీపీ తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజీలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు అడ్మిషన్ సమయంలో తల్లిదండ్రుల నుంచి ప్రత్యేక అండర్‌టేకింగ్ తీసుకోవడం తప్పనిసరి చేయనున్నట్లు చెప్పారు. డ్రగ్స్ కేసులు నమోదైతే ఆయా విద్యాసంస్థలపైనా బాధ్యత ఉంటుందని హెచ్చరించారు. సైబర్ నేరాలు రాష్ట్రానికి పెద్ద సవాలుగా మారాయని పేర్కొన్న డీజీపీ, ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక రోడ్ సేఫ్టీ బ్యూరో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై వెనుక సీట్లో కూర్చునే వారికీ సీట్ బెల్ట్ తప్పనిసరి చేయనున్నట్లు స్పష్టం చేశారు. పోలీసు శాఖలో సేవాభావం ఉన్నవారే పనిచేయాలని డీజీపీ సూచించారు. రాష్ట్రంలోని 75 వేల మంది పోలీసు సిబ్బందికి హెల్త్ మానిటరింగ్ యాప్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. మహిళా పోలీసు అధికారులకు మరింత ప్రాధాన్యం కల్పిస్తూ శాఖలో వారి భాగస్వామ్యాన్ని పెంచనున్నట్లు పేర్కొన్నారు. అవినీతి పోలీసులపై ఎలాంటి ఉపేక్ష ఉండదని డీజీపీ హెచ్చరించారు. అవినీతికి పాల్పడితే ఏసీబీ ట్రాప్ తప్పదని స్పష్టం చేశారు. రౌడీషీటర్లపై కఠిన చర్యలు కొనసాగుతాయని, చట్టబద్ధంగా పనిచేసే ప్రతి పోలీసు అధికారికి పూర్తి అండగా ఉంటానని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

## ధాన్యం నిల్వ కొరకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలి:



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 19 (లోకల్ గైడ్): జిల్లాలో ధాన్యం నిల్వ చేయుటకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే గోదాములకు తరలించాలని చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా, ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. ఇతర జిల్లాల్లో గోదాములు అందుబాటులో ఉంటే, ఆ ప్రదేశాలు గుర్తించి ధాన్యం అక్కడికి తరలించాలని వివరించారు. ధాన్యం నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, తగినంత మంది హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పై హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు




హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లో ఐదవ డివిజన్ హనుమాన్ నాగర్ ఫేజ్-2 కాలనీలోని ఏకశిల జూనియర్ కాలేజ్ సమీపంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , కార్పొరేటర్ శ్రీమాన్ నారాయణ నేతృత్వంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ అభివృద్ధి పనుల పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కాలనీలో నీరు నిల్వ ఉండటం, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థ, వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు, కొత్త రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరగడం పట్ల కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే , కమిషనర్ , శ్రీమాన్ నారాయణ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, శంకుస్థాపన కార్యక్రమంతో మాత్రమే పరిమితం కాకుండా వర్షాకాలం రాకముందే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాలనీ అధ్యక్షులు మరియు కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే అభ్యర్థన చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, కందికొండ బలరాం, మురళి, బ్లూమ్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్, సమ్మయ్య, రాజేశ్వరమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 19 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ 10 ఏళ్ల సడలింపు ఏడాది పాటు అమల్లో ఉంటుందని పేర్కొంది. దీంతో రాబోయే నోటిఫికేషన్లలో ఎంతో మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు వీలు కలగనుంది. అయితే 44యూనిఫామ్ సర్వీసులకు ఈ సడలింపు వర్తించదు.

## తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల ఆవేదన సభ

-"ఉద్యోగం మా హక్కు.. సాధించడం మా లక్ష్యం"

-అన్ని శాఖలలో ఖాళీల భర్తీకి ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ లు విడుదల చేయాలి




హైదరాబాద్, మే 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల ఆవేదన సభ నిర్వహించ నున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే అన్ని శాఖలలో ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. డీఎస్సీ, గురుకుల, మోడల్ స్కూల్, జేఎల్, డీఎల్, ఎస్ఐ, పీసీ, గ్రూప్స్, జీపీఓ, పవర్ సెక్టార్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అన్ని రకాల నోటిఫికేషన్లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఈ ఆవేదన సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోందని, చదువులు పూర్తి చేసిన యువత ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం 2026 మే 20 తేదీన ఉదయం 11:00 గంటలకు, హైదరాబాద్‌లోని ధర్నా చౌక్, ఇందిరాపార్క్, అశోక్ నగర్ వద్ద జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.నిర్వాహకులు: అస్మా: 7206832747 కయ్య వెంకటేష్: 9133498817 తెలంగాణ నిరుద్యోగ జేఏసీ

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి



ఖమ్మం మే 19:లోకల్ గైడ్ :జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మంజుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయకులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్, సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం... జ్యోతి, డిడి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ

దరఖాస్తుల సమర్పణకు

జూన్ 6 చివరి తేదీ

1వ, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు ఖమ్మం జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

ఖమ్మం, మే- 19:లోకల్ గైడ్ :2026-27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జి.జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్ / డే స్కాలర్స్) లో 128 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 131 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి లక్షా 50 వేలు లోపు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల లోపు ఉండాలని, తల్లిదండ్రులు డిగ్రీ లేదా అంత కంటే ఎక్కువ చదువుకుని ఉంటే అనర్హులని స్పష్టం చేశారు. 1వ తరగతి ప్రవేశం కోరే విద్యార్థులు 2020 జూన్ 1 నుండి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలని (5 నుండి 6 సంవత్సరాల లోపు), ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం ఎస్సీ ఉపకులాల వారీగా (కేటగిరి-1 కు 1 శాతం, కేటగిరి-2 కు 9శాతం, కేటగిరి-3 కు 5 శాతం) సీట్లు కేటాయించబడతాయని వివరించారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 20 నుండి జూన్ 06 వరకు ఖమ్మం కలెక్టరేట్ (వెంకటాయపాలెం) లోని రూమ్ నెంబర్ ఎ-34 లో గల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుల వారి కార్యాలయం నుండి పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధృవీకరణ పత్రాలతో (మీ-సేవ ద్వారా పొందిన లేటెస్ట్ కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్/రేషన్ కార్డు, మార్క్స్ మెమో లేదా బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు) జతపరిచి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తిరిగి అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకుల (ఐ,,ప్రచురణార్థంబెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం... జ్యోతి, డిడి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ దరఖాస్తుల సమర్పణకు జూన్ 6 చివరి తేదీ లి1వ, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు ఖమ్మం జిల్లాలోని ఎస్సీ విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలిఖమ్మం, మే- 19:2026-27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు జి.జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్ / డే స్కాలర్స్) లో 128 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 131 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి లక్షా 50 వేలు లోపు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల లోపు ఉండాలని, తల్లిదండ్రులు డిగ్రీ లేదా అంత కంటే ఎక్కువ చదువుకుని ఉంటే అనర్హులని స్పష్టం చేశారు. 1వ తరగతి ప్రవేశం కోరే విద్యార్థులు 2020 జూన్ 1 నుండి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలని (5 నుండి 6 సంవత్సరాల లోపు), ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం ఎస్సీ ఉపకులాల వారీగా (కేటగిరి-1 కు 1 శాతం, కేటగిరి-2 కు 9శాతం, కేటగిరి-3 కు 5 శాతం) సీట్లు కేటాయించబడతాయని వివరించారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 20 నుండి జూన్ 06 వరకు ఖమ్మం కలెక్టరేట్ (వెంకటాయపాలెం) లోని రూమ్ నెంబర్ ఎ-34 లో గల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుల వారి కార్యాలయం నుండి పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధృవీకరణ పత్రాలతో (మీ-సేవ ద్వారా పొందిన లేటెస్ట్ కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్/రేషన్ కార్డు, మార్క్స్ మెమో లేదా బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు) జతపరిచి జూన్ 6వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తిరిగి అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకుల (ఐఐ-ాఐఐఐ) కార్యాలయంలో సంప్రదించాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది. కార్యాలయంలో సంప్రదించాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదిలాబాదు పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటుదాం: 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'కు కలెక్టర్ రాజర్షి షా పిలుపు



అదిలాబాద్ జిల్లా మే 19 (లోకల్ గైడ్):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా వినూత్నంగా 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం మావల పార్క్‌లో నిర్వహించిన ప్రెస్ టూర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో కలిసి సఫారీలో పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాదు జిల్లాలోని అద్భుతమైన ప్రకృతి సంపద, జలపాతాలు, చారిత్రక వైభవం, స్థానిక ఆదివాసీ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు పరిచయం చేసేందుకు జిల్లా యంత్రాంగం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ పోటీల నిర్వహణ వల్ల జిల్లా పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించడమే కాకుండా, స్థానిక కంటెంట్ క్రియేటర్ల ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్స్ అందరూ అర్హులని స్పష్టం చేశారు. పోటీదారులు ఆదిలాబాదు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, ప్రకృతి అందాలు, జలపాతాలు, చారిత్రక కట్టడాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా రీల్స్ లేదా వీడియోలను రూపొందించాల్సి ఉంటుందని తెలిపారు.పోటీకి పంపే వీడియోలు తప్పనిసరిగా అత్యుత్తమ నాణ్యతతో కూడిన 4ఖ ఫార్మాట్‌లో ఉండాలన్నారు. ఈ నెల మే 21 గురువారం ఉదయం 11గంటల లోపు ఆసక్తి గల క్రియేటర్లు తమ సొంత పెన్‌డ్రైవ్ ద్వారా జిల్లా కేంద్రం లోని విద్యుత్ తరంగిని ఫంక్షన్ హాల్ లో నేరుగా వీడియోలను అందజేయాలన్నారు. సందేహాలు, సలహాల కోసం జిల్లా పర్యాటక శాఖ అధికారి వి. రవికుమార్ -- 9440816087, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఇ. విష్ణువర్ధన్ -- 9154170902 లను సంప్రదించవచ్చని తెలిపారు.పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రియేటర్లకు జిల్లా యంత్రాంగం తరపున ప్రథమ బహుమతిగా ?5,000/-, ద్వితీయ బహుమతిగా ?4,000/-, తృతీయ బహుమతిగా ?3,000/- నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ఆదిలాబాదు జిల్లా, పరిసర ప్రాంతాలలోని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లా పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, ఆదిలాబాదు జిల్లా చే జారీ చేయడమైనది.



## కోఆప్షన్ ఎన్నికల్లో పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే పటేల్ ఎన్నికైన ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు బిజెపి మద్దతు దారులే

నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 19 (లోకల్ గైడ్): భైంసా మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పంతం నెగ్గించుకున్నారు. మొదట్లో జరిగిన మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో బిజెపి కౌన్సిలర్ ను తప్పు దోవ పట్టించడంతో అప్పట్లో ఎన్నిక రసబాసాగా మారి ఎన్నిక వాయిదా పడగా, మంగళవారం జరిగిన మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికల్లో మూడు స్థానాలకు ఎన్నికలు జరగగా మూడు కోఆప్షన్ పదవులు మున్సిపల్ చైర్మన్ మద్దతు దారులు దక్కించుకున్నారు. దీంతో నాలుగు కోఆప్షన్స్ స్థానాల్లో మూడు బిజెపి మద్దతు దారులు కైవసం చేసుకున్నారు. ఎన్నిక ప్రారంభం కావడంతో ఆరుగురు బిజెపి కౌన్సిలర్లు, ఏడుగురు ఇండిపెండెంట్ కౌన్సిలర్లు, ఎక్స్ అఫీషియో సభ్యుని హోదాలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎంఐఎం కౌన్సిలర్లు గైరాజరవడంతో కోఆప్షన్ ఎన్నిక ఏకపక్షం అయింది. అనుకున్న స్థానాలు లేకపోయినప్పటికీ ఎంఐఎం పార్టీ కో ఆప్షన్ మెంబర్ల ను ద క్కించుకోవడానికి ఎత్తులు వేయడం, పలు ఆరోపణలు చేసినప్పటికీ ఎమ్మెల్యే పటేల్ ముందు ఎలాంటి పాచికలు పారలేదు. మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి నేత్రుత్వం లో కౌన్సిలర్ లు హైకోర్ట్ కు వెళ్లగా ఎన్నిక జరిగింది...

### ముగ్గురు కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గా తోట లింగురాం, ముజీబ్ అహ్మద్, అల్లకొండ కవిత ఎన్నికయ్యారు. ఇందులో ఇద్దరు తోట లింగురాం, ముజీబ్ హైమద్ లు గతం లో మున్సిపల్ వైస్ చైర్మన్ లు గా పదవులు చేపట్టిన వారే.. అల్లకొండ కవిత గతం లో కౌన్సిలర్ గా పనిచేశారు.. వీరికి నియామక పత్రాలను సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, కమి షనర్ లింగయ్య నియామక పత్రాలను అందజేశారు...

### మున్సిపల్ కార్యాలయం ముందు మిన్నంటిన సంబరాలు




కో ఆప్షన్ ఎన్నికల్లో బిజెపి మద్దతు దారులు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నిక కావడంతో మున్సిపల్ కార్యాలయం ముందు సంబరాలు మిన్నంటాయి. బిజెపి నాయకులు కార్యకర్తలు, మున్సిపల్ వైస్ చైర్మన్ అభిమానులు, టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వారితో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు..

### అనవసరపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### జాబీర్ హైమద్ ను హెచ్చరించిన మున్సిపల్ చైర్మన్

తమ నేత ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ హైమద్ ను హెచ్చరించారు. కో ఆప్షన్ ఎన్నిక ముగిసిన అనంతరం అయన మీడియా తో మాట్లాడారు. మరో మారు ఇలాంటి ఆరోపణలు చేస్తే తగిన రీతిలో సమాధానం చెబుతామన్నారు. గతం లో తప్పు దోవ పట్టించి ఎం. ఐ. ఎం. పార్టీ ఒక కో ఆప్షన్ స్థానాన్ని దక్కించుకున్న విషయం లో న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు.

## రైతు కష్టాన్ని అరణ్య రోదన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 19 (లోకల్ గైడ్):నిర్మల్ జిల్లాలో..వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలి. బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేత. ఈ నెల 30 లోగ కొనుగోళ్లు పూర్తి చేస్తాం. కలెక్టర్ భవేశ్ మిశ్రా హామీ వరిధాన్యాం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమి, తరుగు తేమ పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టి యుద్ధ ప్రాతిపదికన నిర్మల్ జిల్లాలో కొనుగోలు చేపట్టాలని కోరుతూ నిర్మల్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసేలా అర్జున్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. బిజెపి రాష్ట్ర పార్టీ, బి జె ఎల్ పి నేత ఏలేటి మహేష్ రెడ్డి గారు మరియు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ గారు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్ గారి అదేశాల మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, గన్ని బ్యాగుల కొరత, హమాలీలు లారీలు సకాలంలో అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పడకేసిందని అర్జున్ ఆవేదన వ్యక్తం చేశారు.

### తరుగు తేమ పేరుతో దళారుల దోపిడీ:

తరుగు తేమ పేరుతో దళారులు దోపిడీ చేస్తున్నారని, రైతు చెమటను తేమ పేరుతో కొలిచే ఈ దోపిడిని తక్షణమే అధికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోళ్లు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ నిరంతరం రైతుల పక్షాన పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ వినతిపత్రంపై స్పందించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా గారు ఈనెల 30లోగా కొనుగోలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మేడిశెమ్మె రాజు, మహిళా నాయకురాలు అలివేలు మంగ,బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ బుర్ర రమేష్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుమ్మరి వెంకటేష్, పోలాస భరత్, నిర్మల్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు రామోజీ నరేష్, కునా శశాంక్, గంజీ రాజు, బీజేవైఎం జిల్లా నాయకులు కందుల హరీష్,అయిండ్ల సాత్విక్, టీకాజీ, ఏం శ్రీనివాస్, నేరల్లా సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి సోప్పరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారంపై దిగుమతి సుంకం పెంపు నిరసిస్తూ నగల దుకాణాల బంద్




నారాయణపేట మే 19:ప్రభుత్వం బంగారం పై 6 శాతం నుంచి15 శాతానికి సుంకాన్న పెంచడాన్ని నిరసిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని నగల దుకాణాలు(సరాఫ్ బజార్) బంద్ పాటించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు దుకాణాలు బంద్ చేసి వ్యాపారులు నిరసన తెలిపారు.అలాగే ఏ ఏ స్కీమ్ కింద బంగారు దిగుమతుపోవిధించిన పరిమితులు ,సిల్వర్ బులియన్ దిగుమతులపై పెరుగుతున్న నియంత్రణ,జి ఎస్టీ పెంచరాదని డిమాండ్ చేశారు.

## పెంచిన వయోపరిమితి అమలు చేయాలి



నారాయణపేట మే 19:తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం కోసం గరిష్ట వయస్సు 34 సంవ త్సరాల నుండి 44 సంవత్స రాలకు పెంచిన జీవో 86 ను సవరించి ఒక సంవత్సరం పాటు కాకుండా కనీసం 5 సంవత్సరాలు అమలు చేయాలని నిరుద్యోగులు హెచ్. నర్సింహా, రాధ కిషన్, శివ అమర్, సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పదేండ్ల వయోపరిమితి పెంచిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వం దృష్టికి గరిష్ట వయోపరిమితి పెంచమని తీసుకొని పోయిన అందరికీ ధన్యవాదములు తెలిపారు. పెంచిన వయోపరిమితి ఒక సంవత్సరం పాటు మాత్రనే వర్తిసుందని ఈ జీవో లో పేర్కొనడం వలన నిరుద్యోగులకు లాభం లేదు అని తెలిపారు.నోటిఫికేషన్స్ వచ్చే లోపు 44 సంవత్సరాలకు పెంచిన పదేండ్ల గరిష్ట వయోపరిమితిని పూర్తి అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు .నిరుద్యోగులకు మేలు జరుగాలంటే కనీసం పెంచిన వయోపరిమితి 5 సంవత్సరాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అధికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ డి. స్వర్ణకుమారి.

ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఏర్పాటు చేయాలి. మైలార్దేవ్ పల్లి లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ డి. స్వర్ణ కుమారి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అధికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ డి. స్వర్ణ కుమారి వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా క్లినిక్ లను నిర్వహించాలని సూచించారు. మంగళవారం అత్తా పూర్ సర్కిల్ ల్లోని మైలార్ దేవ్ పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణ కుమారి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను , సిబ్బంది హాజరు పట్టికను ,హాస్పిటల్ లోని బెడ్లను , మెడిసిన్ ఎక్స్పైరీ డేట్ లను పరిశీలించారు. గర్భిణీలకు సరైన వైద్య సేవలు అందుతున్నాయా అని వైద్యాధికారులను అడిగి తెలుసుకుంటూ అన్ని రకాల వైద్య సేవలను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెరిగేలా చూడాలని, ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం తో పాటు రక్తహీనత ఉన్నవారికి సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారు వేచి ఉండే ప్రాంతంలో కూర్చునే ఏర్పాట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల సేవా భావంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ విద్యార్థులను సన్మానించి టీడీపీ నాయకులు



నారాయణపేట మే 19:నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందేన్ పల్లి గ్రామ విద్యార్థి వై శివ కుమార్ యాదవ్ ఇంటర్ ఫస్టియర్ సీ.ఇ.సీ.లో 495/500 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిన సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరపున మహబూబ్ నగర్ టిడిపి పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ ఆధ్వర్యంలో శివ కుమార్ యాదవ్ ను శాలువతో సత్కరించి ఎన్టీఆర్ చంద్రబాబు లోకేష్ బాబు ఫోటోలతో కూడిన మెమొంటోను అందజేశారు.అదేవిధంగా ఇంటర్ సెకండియర్ లో జి మోహన్ యాదవ్ 963/1000 మార్కులు సాధించి జిల్లా సెకండ్ ర్యాంకు సాధించడం జరిగింది మోహన్ యాదవ్ కు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి మిఠాయిలు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థులు శివకుమార్ యాదవ్ మోహన్ యాదవ్ లను ఆదర్శంగా తీసుకుని మంచి చదువు చదివి గ్రామానికి జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా భవిష్యత్తులో మీరు మంచి ఉద్యోగాలు పొందాలని కోరినారు మంచి మార్కులు సాధించి టాపర్గా నిలిచిన విద్యార్థులకు ఎన్టీఆర్ ట్రస్టు తరపున స్కాలర్షిప్ అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. శివ కుమార్ యాదవ్ కు మోహన్ యాదవ్ కు టాపర్గా నిలిచినందుకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు విద్యార్థులు మంచిగా చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రోత్సహిస్తుం దన్నారు. చాలామంది బీద విద్యార్థులను విదేశాలకు పంపించిన ఘనత ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మొగులప్ప లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ లు కలిసి సన్మానించారు ఈ కార్యక్ర మంలో టిడిపి పార్లమెంటు నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు రాములు యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు మొగులప్ప లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ ఈరన్న గౌడ్ భీమప్ప అంజి నరసింహులు రవి రఘు కేశప్ప అంజమ్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్యాగం, నిరాడంబరత, విప్లవ చైతన్యాల సంగమం - పుచ్చలపల్లి సుందరయ్య

: 41వ వర్ధంతి సందర్భంగా ఘనంగా స్మారక సభ, యువతకు స్ఫూర్తిగా నిలిచిన కమ్యూనిస్టు నేత




లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి "కార్మికులు చేతుల్లోనే సమాజ మార్పు ఉంది. ఏకం, పోరాటం, త్యాగం - ఇవే మన విజయానికి మార్గం" అని నినదించిన మహోన్నత విప్లవకారుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ పితామహుడు, సీపీఐ(ఎం) తొలి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో లో జరిగిన స్మారక సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్, సీతారాం నాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా విచ్చేసిన ళి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య రి ప్రసంగిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు."1913 మే 1న నెల్లూరు జిల్లా అలగానిపాడులో అగ్రకుల భూస్వామ్య కుటుంబంలో 'సుందరరామిరెడ్డి'గా జన్మించారు. కానీ కేవలం 8 ఏళ్ల చిరుప్రాయంలోనే కులవ్యవస్థను అసహ్యించుకుని, తన పేరులోని 'రెడ్డి'ని శాశ్వతంగా తొలగించుకున్న ధిక్కార స్వరం ఆయనది. 17 ఏళ్లకే మహాత్మా గాంధీ పిలుపుతో కళాశాల విద్యను త్యజించి స్వాతంత్ర్యోద్యమంలో దూకిన దేశభక్తుడు. 1934లో సోషలిస్టుగా, 1936లో కమ్యూనిస్టుగా మారి జీవితాంతం ఆ మాటకు కట్టుబడ్డారు" అని వివరించారు.

### తెలంగాణ సాయుధ పోరాట సారథి:

"1946-51 మధ్య జరిగిన చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య వెన్నెముకగా నిలిచారు. నైజాం నవాబు, దొరలు, దేశ్‌ముఖ్‌ల వెట్టిచాకిరీకి, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా 'భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం' అనే నినాదంతో 3 వేల గ్రామాల్లో, 10 లక్షల ఎకరాలను పేదలకు పంచిపెట్టిన మహోద్యమం అది. 'గ్రామ రాజ్యం'లను స్థాపించి సమాంతర ప్రభుత్వాన్నే నడిపారు. ఆ పోరాట ఫలితంగానే తర్వాతి కాలంలో భూసంస్కరణల చట్టాలు వచ్చాయి" అని తెలిపారు.

### నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం:

"స్వతంత్ర భారతంలో రెండు సార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచినా, 'సైకిల్ ఎమ్మెల్యే'గానే ప్రజల మధ్య తిరిగారు. పార్లమెంటుకు సైతం సైకిల్‌పైనే వెళ్లేవారు. తనకు వారసత్వంగా వచ్చిన వేల ఎకరాల భూమిని, ఆస్తులను పార్టీకి, పేదలకు రాసిచ్చేశారు. చివరివరకు సొంత ఇల్లు కూడా లేకుండా, పార్టీ ఆఫీసులోనే జీవితం గడిపారు. ప్రజాసేవ కోసం తన సహచరి, ఉధ్యమకారిణి కామ్రేడ్ లీలావతి తో కలిసి సంతానం వద్దని నిర్ణయించుకున్న త్యాగధనుడు. ఒకసారి పార్టీ మహాసభలో కొందరు బహిరంగ మలవిసర్జన చేయడాన్ని చూసి, వారు వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో శుభ్రం చేసిన మానవతామూర్తి ఆయన" అని సభికులు కళ్లు చెమర్చుకున్నారు.

### నేటి రాజకీయాలకు చెంపపెట్టు:

సీపీఎం జిల్లా కార్యదర్శి ళి సాదుల శ్రీనివాస్ రి మాట్లాడుతూ "నేడు పది తరాలకు సంపాదించుకునే రాజకీయాలు చూస్తున్నాం. కానీ సుందరయ్య పది తరాలు బాగుపడాలని రాజకీయాలు చేశారు. అవినీతి, బంధుప్రీతి, కులతత్వం రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో ఆయన నిజాయితీ, నైతిక విలువలు, నిబద్ధత యువతకు దిక్సూచి. మార్క్సిస్టు సిద్ధాంతాన్ని గాంధేయ విలువలతో మేళవించి 'కమ్యూనిస్టు గాంధీ'గా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన రాసిన 'తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు', 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' గ్రంథాలు ప్రతి కార్యకర్త చదవాలి" అని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం 1 నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో పుచ్చలపల్లి సుందరయ్య గారి జీవిత చరిత్ర, త్యాగాలను పాఠ్యాంశంగా చేర్చాలి.రైతు సమస్యలు:ళి కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసి, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం మీరాకి చట్టబద్ధత కల్పించాలి.కార్మిక హక్కులు:ళి 4 లేబర్ కోడ్‌లను రద్దు చేసి, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి. డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ాాం రామ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి జిల్లా దూడ్డెలా రామూర్తి పట్టణ కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల నాగన్న చాగంటి భాగ్యమ్మ బానోత్ వెంకన్న తోట శ్రీను మందుల మహేందర్ లాలైయ్య గౌని వెంకన్న వీణ రజాక్ 15వ వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు శాఖ కార్యదర్శి లు పార్టీ సభ్యులు తదితరులు పాల్గున్నారు

## ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు, విస్తృతంగా పర్యటించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి మహబూబాబాద్ క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు విస్తృతంగా పర్యటించి కొనుగోళ్లలో వేగం పెంచాలి,నరసింహులపేట, చిన్నగూడూరు మండలాలలో విస్తృతంగా పర్యటించిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, నరసింహులపేట, చిన్న గూడూరు మండలాలలో కలెక్టర్ ఆకస్మిక విస్తృత పర్యటనలు చేశారు, ఈ సందర్భంగా మండల కేంద్రంలో మక్కజొన్న, ధాన్యం,పెద్దనాగారం, వసురుతండలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశారు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ రికార్డులను సరిగా మెయింటైన్ చేయడం లేదనీ, ఇప్పటివరకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, గన్ని సంచుల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఓ, అగ్రికల్చర్ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,జిల్లావ్యాప్తంగా అన్ని మక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ రవాణా తదితర అంశాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే హెచ్చరించడం జరిగిందని అయినా కొన్నిచోట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని అట్టి వారిని గుర్తించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాతనే కూపన్ల ద్వారా కేటాయించాలని సూచించారు,రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, హమాలీలను అధికంగా అందుబాటులో ఉంచుకోవాలని లోడింగ్,అన్లోడింగ్ విషయంలో వేగంగా ముందుకు సాగాలని సూచించారు,ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి రమేష్, మేనేజర్ నరసింహారావు, స్థానిక ఎంపీడీవో ఎమ్మార్వో తదితరులు ఉన్నారు.

## సమైక్య భవన నిర్మాణం పరిశీలన



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గంలోని పెర్కపల్లి గ్రామపంచాయతీలో సమైక్య భవన నిర్మాణం పూర్తి కావడంతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాం చెందర్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజలు,రైతులు సమైక్య భవనాన్ని వినియోగించి కొని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా నిధులు మంజూరు చేస్తు అభివృద్ధికి సహకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గం అధికార ప్రతినిధి బత్తుల రవి,తాళ్ల గురిజాల సర్పంచ్ వంగ రామన్న,లంబాడి తండా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్,పెర్కపల్లి కాంగ్రెస్ నాయకులు సందేల మల్లేష్,బాకం అంజయ్య,బోలిశెట్టి సుధాకర్,సింగతి అర్జయ్య,బానోత్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి జిల్లా ఎస్పీ ఆదేశం..

జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 19 .(లోకల్ గైడ్)జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాల నియంత్రణతో పాటు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విదంగా సమర్ధవంతగా పని చేయాలనీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, కోర్టు విచారణలు, నేరస్తులకు శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి



తెలుసుకొని మాట్లాడుతూ యూ ఐ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు అధికారులతో సమన్వయం చేస్తుకుంటూ సీసీ నంబర్లు పెండింగ్, వారెంట్ల అమలు, పెండింగ్ సమన్ల తక్షణ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఎన్ డి పి ఎస్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విదంగా పనిచేయాలని, మాదకద్రవ్యాల సరఫరా, రవాణా, వినియోగంపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, ప్రమాదకర కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత ముమ్మరం చేయడంతో పాటు హెల్మెట్, సీట్ బెల్ట్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు. దొంగతనాలు, చోరీలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు రాత్రి, పగలు గస్తీలు నిర్వహించాలని, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు స్వాధీనం చేసిన ఆస్తులను త్వరితగతిన అందజేయాలని సూచించారు.డయల్-100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి సంఘటన స్థలానికి తక్షణమే చేరుకోవాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కేసును బాధ్యతగా విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బ్యాంక్ మోసాలు, ఓటిపి మోసాలు, ఫేక్ లింకులు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లపై గ్రామ స్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పెంచేలా ప్రజలు, వ్యాపార సంస్థల యజమానులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటి ద్వారా కేసుల ఛేదన వేగవంతం అవుతుందని తెలిపారు. పోలీస్ అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన సేవలు అందించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పోలీసులు పనిచేయాలని,శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. జిల్లాలో నేర నియంత్రణ, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా భద్రత అంశాల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్బీ డీఎస్పీ రవి,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ ..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)..మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియా వ్యాపారస్తులు,తిలక్ వాకర్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు ఎలుక వెంకటేష్,కుటుంబ సభ్యులు సహకారంతో తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం పట్టణంలో అంబలి పంపిణీ చేశారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులు సుమారు 500మందికి ఉచితంగా అంబలి పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.పలువురు దాతల సహకారంతో ప్రతిరోజు అంబలి పంపిణీ ద్వారా ప్రజల దాహాన్ని తీర్చే ప్రయత్నం చేస్తున్నామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,రత్నం రాజం,కజ్జం రమేష్,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,మాదరబోయిన రాజేందర్,ఎం సారయ్య,కుమ్మరికుంట శ్రీనివాస్,బాల రాజన్న,నాగుల లింగయ్య,ఆకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు

## బాలికలకు అవగాహన సదస్సు..




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్నేహ సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బృందాలు మంగళవారం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు చిన్నారుల రక్షణ,లింగ సమానత్వం,సైబర్ నేరాల నివారణ,బాల్య వివాహాల నిర్మూలన,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు,చట్టపరమైన రక్షణల గురించి వివరించారు.బాలికలు,విద్యార్థినులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని తమ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇంచార్జి ఎస్సై బిక్కులాల్,సిబ్బంది స్వప్న,రజిని,వరలక్ష్మి,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భోజన వసతి కల్పించిన బాల్క సుమన్ ఫౌండేషన్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలో ఎంతో కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు గోదాముల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సి పరిస్థితి నెలకొంది.కొనుగోలు కేంద్రాల వద్ద క్యూ లైన్లలో నిలబడి రైతులు నానా అవస్థలు పడుతున్నా,కనీసం తాగడానికి మంచినీళ్లు,ఎండకు నీడ కూడా కరువైంది.రైతుల దీనస్థితిని అర్థం చేసుకున్న బాల్క సుమన్ ఫౌండేషన్ సభ్యులు తక్షణమే స్పందించి గోదాముల వద్ద వేచి ఉన్న రైతుల కోసం టెంట్లు వేసి నీడ వసతి ఏర్పాటు చేసి,అలసిపోయిన రైతులకు భోజన వసతి కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు.రైతులు,డ్రైవర్లు వెయ్యి మందికి పైగా భోజనాలు చేశారు.ఇలాంటి క్లిష్ట సమయంలో తమకు ఆకలి తీర్చి నీడ కల్పించినందుకు బాల్క సుమన్ ఫౌండేషన్ సభ్యులకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా పశువులను తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు....

సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర నిఘా....

మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేసేందుకు అక్రమంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ తెలిపారు.బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను మంచిర్యాల డిసిపి స్థానిక పోలీస్ అధికారులతో కలిసి సందర్శించి,చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు.మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని,జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు,బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర అంశాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను అక్రమంగా రవాణా చేయడం,వధించడం పూర్తిగా నిషేధమని,అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇతర రాష్ట్రాలు,జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టుల వద్ద 24/7నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తు నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.చెల్లుబాటు



అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు.పశువుల అక్రమరవాణా,అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ప్రతి పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని డీసీపీ ఆకాంక్షించారు.జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.మహారాష్ట్ర వైపు నుంచి అక్రమ ధాన్యం రవాణా జరగకుండా వ్యవసాయశాఖ,రెవెన్యూశాఖలతో సమన్వయం చేసుకుని తనిఖీలు నిర్వహించాలని,ఒక రాష్ట్రం నుంచి వచ్చినట్లయితే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.డీసీపీ వెంట జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,కోటపల్లి,భీమారం ఎస్సైలు రాజశేఖర్,రాజేందర్ లు ఉన్నారు.

## గిరిజన మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## ఆధునిక పద్ధతుల్లో చేపల పెంపకం చేపట్టాలి

## సబ్సిడీపై వాహనాలు, ఐస్ బాక్సుల పంపిణీకి ప్రణాళికలు

సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా మే 19 (లోకల్ గైడ్):గిరిజన ప్రాంతాల్లోని మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్ పీఎంఆర్సీ భవనంలో గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార



సంఘం సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఉట్నూర్ ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) మంద మకరంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన మత్స్యకారులు కేవలం సాంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా మత్స్య శాఖ అధికారులు సూచించే ఆధునిక చేపల పెంపక విధానాలను అలవర్చుకోవాలని సూచించారు. జిల్లాలోని గిరిజన జలాశయాలు, చెరువుల్లో మత్స్య సంపదను పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీలు, రాయితీలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. గిరిజన మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.చేపల ఉత్పత్తి మాత్రమే కాకుండా వాటి రవాణా, మార్కెటింగ్‌కు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మత్స్యకారులకు సబ్సిడీపై వాహనాలు, ఐస్ బాక్సుల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. సంఘాల్లోని ప్రతి సభ్యునికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం ఐటిడిఎ పీఓ మాట్లాడుతూ, గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల బలోపేతానికి ఐటిడిఎ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గిరిజన యువత ఆధునిక సాంకేతికతను వినియోగించి మార్కెటింగ్ రంగంలో కూడా రాణించాలని సూచించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా విక్రయాలు చేపడితే అధిక లాభాలు పొందవచ్చన్నారు.గిరిజన ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు మత్స్య రంగంలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటిడిఎ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. ఆధునిక వలలు, మోటార్ బోట్లు, ఇతర పరికరాల కొనుగోలుకు రాయితీ రుణాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి లాయక్ మొహమ్మద్దీన్, ఆర్డీవో కూనలా గంగాధర్, మత్స్య శాఖ అధికారులు, గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీస్,ఎక్సైజ్ సంయుక్త దాడులు

30గుడుంబా తయారీ స్థావరాలపై దాడి .....

2500లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా చెన్నూరు పరిధిలో అక్రమ గుడుంబా తయారీ,విక్రయాలను అరికట్టేందుకు చెన్నూర్ రూరల్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో నీల్వాయి ఎస్ఐ,చెన్నూర్,బెల్లంపల్లి ఎక్సైజ్ ఎస్సైలు సిబ్బందితో కలిసి మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి బయ్యారం గ్రామంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తించిన 30 గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి,అక్కడ నిల్వ ఉంచిన సుమారు 2500లీటర్ల



బెల్లం పానకం స్వాధీనం చేసుకుని సంఘటనా స్థలంలోనే ధ్వంసం చేశారు.అనంతరం సిఐ గ్రామస్తులతో మాట్లాడుతు అక్రమంగా గుడుంబా తయారీ,విక్రయించడం చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు.ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,గుడుంబా తయారీ,విక్రయాలలో ఎవరైనా పాల్గొన్నట్లు గుర్తిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలు అక్రమ మద్యం తయారీ,వినియోగానికి దూరంగా ఉండాలని,గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్,ఎక్సైజ్ అధికారులు,సుమారు 40మంది సిబ్బంది పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.. అదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా




అదిలాబాద్ జిల్లా మే 19 (లోకల్ గైడ్):యువతలో నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా మంగళవారం జడ్పి సమావేశ మందిరంలో యువతకు కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ (నైపుణ్యాభివృద్ధి) పై నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం యువతలో నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని, యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా ప్రైవేట్ రంగంలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. జీవితంలో ఎప్పుడూ 'ప్లాన్-బి'తో సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఉట్నూరు ూజ, ఐటిఐలలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టాటా మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీల్లో ఉచిత వసతితో పాటు రూ.17,000 ప్రారంభ వేతనంతో ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. అలాగే యువతకు మెరుగైన వసతులు కల్పించేందుకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ స్టడీ సర్కిల్‌కు సొంత భవనం కూడా మంజూరైందని వెల్లడించారు. పోటీ పరీక్షల్లో, ఇంటర్వ్యూలలో రాణించడానికి కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ వంటి అంశాలు కీలకమని స్పష్టం చేశారు. యువత కనీసం 10వ తరగతి స్థాయి బేసిక్ మ్యాథమెటిక్స్‌పై పట్టు సాధించాలని, ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) పాత్ర పెరిగినందున, దీనిపై అవగాహన పెంచేందుకు జిల్లా యువత కోసం ప్రత్యేకంగా ఒకటి లేదా రెండు రోజుల సదస్సులు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పోస్టర్‌ను ఆవిష్కరించారు. తదుపరి యువత నైపుణ్య శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్న ప్రతినిధులను, అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ సదస్సులో డివైఎస్ఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థసారథి, ఉట్నూరు, ఆదిలాబాదు ూజ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్, శ్రీనివాస్, బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, చీు డేటా ప్రతినిధి మల్లికార్జున్, కళా అకాడమీ లెక్చరర్ వైష్ణవి, ఎన్‌లాప్స్ ఇండియా ప్రతినిధి ప్రణవి, యువతీ యువకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలను వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు



అదిలాబాద్ జిల్లా మే19 (లోకల్ గైడ్):జొన్నల కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆదిలాబాదు మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస వసతులు సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేకంగా చర్చించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన వాహనాల (ట్రాన్స్‌పోర్ట్) లభ్యత హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జొన్నలు విక్రయించిన రైతులకు నగదు చెల్లింపులు (పేమెంట్స్) సకాలంలో, వేగంగా జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్, మార్కెటింగ్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధీ దూరం చేసే ఎత్తుగడలపై పోరాడుదాం -వ్యకాస నేతలు

-నేడు కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయండి



ఖమ్మం జిల్లా,కారేపల్లి:లోకల్ గైడ్, మే 19 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలకు ఉపాధి దూరం చసే ఎత్తుగడలు వేస్తుందని దానిపై ఐక్యంగా పోరాడుదామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధీ హామీ పనుల ను వ్యకాస బృందం పరిశీలించింది.కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలపై వివక్షత చూపుతుందన్నారు. ఉపాధీ హామీ కి నిధులు కేటాయింపులో కోత, ఉపాధీ కి 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని, మిగతా 40 శాతం రాష్ట్రం ఇవ్వాలని షరతు పెట్టటం ఉపాదీ హక్కును లాక్కోవటమేన్నారు. పని ప్రదేశంలో రెండు సార్లు పోటో పద్దతి రద్దు చేయాలని, ప్రతి ఒక్కరి 200రోజుల పని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్స్, పనిముట్లు అందించటంతో పాటు వేసవీ అలవెన్స్ చెల్లించాలన్నారు. ఉపాధీ హామీ సమస్యల పరిష్కారానికి ఈనెల 20వ తేదిన ఖమ్మం కలెక్టర్‌ట్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తేజావత్ చందర్ , రమేష్ , వెంకన్న , సరోజా తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి

## -'మా తండాలో మా రాజ్యం' స్ఫూర్తితో తరలిరావాలి

-ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ మంగ్యజీ నాయక్

-కారేపల్లిలో మహధర్నా వాల్ పోస్టర్లు, కరపత్రాల విడుదల



ఖమ్మం జిల్లా , కారేపల్లి : లోకల్ గైడ్, మే 19 : లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) వ్యవస్థాపకులు బెల్లయ్య నాయక్, మూడవత్ రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 26న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న 'చలో హైదరాబాద్ మహధర్నా'ను గిరిజన సమాజం అంతా ఏకమై జయప్రదం చేయాలని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బోడ మంగ్యజీ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో మహధర్నా వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆయన విడుదల చేసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మంగ్యజీ నాయక్ మాట్లాడుతూ.. ముప్పై ఏళ్లుగా గిరిజన సమస్యలపై ఎల్‌హెచ్‌పీఎస్ రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. గిరిజనుల చిరకాల స్వప్నమైన "మా తండాలో మా రాజ్యం" లక్ష్యాన్ని సాధించడంతో పాటు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయించిన ఘనత ఈ సంస్థదేనన్నారు. దీని స్ఫూర్తితోనే వందలాది మంది గిరిజన బిడ్డలు రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు.చేవెళ్ల డిక్లరేషన్ హామీలను అమలు చేయాలిఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన "చేవెళ్ల డిక్లరేషన్" లోని 12 హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తండాల ఆత్మగౌరవన్నీ కాపాడుకోవడానికి యూవత, మేధావులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పీ ఎస్ నాయకులు లకావత్ విను వికాస్, లకావత్ రాందాస్, భూక్యా నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ విస్తృత తనిఖీలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 19 . (లోకల్ గైడ్). ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలులో భాగంగా నల్లగొండ పట్టణంలో మంగళవారం విస్తృత స్థాయిలో "ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్" తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నల్లగొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి, ఎఫ్ఎస్‌డబ్ల్యూ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, డ్రైవర్ పి. వంశీ పాల్గొన్నారు.ఆర్పీ రోడ్, డీఈఓ కార్యాలయం పరిసరాలు, డీవీకే రోడ్, సాగర్ రోడ్ ప్రాంతాల్లోని స్ట్రీట్ ఫుడ్ సెంటర్లు, పండ్ల వ్యాపారులు, హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఫ్రూట్ జ్యూస్ సెంటర్లు, టీ స్టాల్స్, కేఫేలు, మండీలలో తనిఖీలు చేపట్టారు.తనిఖీల్లో పలు ఆందోళనకర అంశాలు వెలుగులోకి వచ్చాయి. కొంతమంది వ్యాపారులు చికెన్, మటన్ వంటి మాంసాహార పదార్థాలను సరైన లేబులింగ్ లేకుండా, "యూజ్ బై డేట్" నమోదు చేయకుండా ఫ్రిజ్‌లలో నిల్వ చేసినట్లు గుర్తించారు. శీతలీకరణ ఉష్ణోగ్రతల నిర్వహణకు సంబంధించిన లాగ్ బుక్స్ కూడా లేకపోవడం గమనించారు. కొన్ని మాంసాహార పదార్థాలు పూర్తిగా పాడైపోయిన స్థితిలో కనిపించాయి.బేకరీలలో గడువు ముగిసిన బిస్కెట్లు, చాక్లెట్లు, సాస్‌లు ఇతర ఆహార పదార్థాలతో కలిపి నిల్వ చేసినట్లు గుర్తించారు.ఆహార భద్రత నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన ఈ పదార్థాలను అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.డీవీకే రోడ్డులోని ఒక కేఫేలో టీ తయారీలో రంగులు వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అనుమానాస్పదంగా గుర్తించిన టీ పొడి, చక్కెర నమూనాలను ప్రయోగశాల విశ్లేషణ కోసం పంపించారు.హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులలో కలిపి సుమారు 120 కిలోల మేర గడువు ముగిసిన, పాడైపోయిన, నిల్వలో చెడిపోయిన ఆహార పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు. వీటిలో చికెన్, మటన్, మంచూరియా, తయారుచేసిన చికెన్ వంటకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు, బియ్యం, నూడుల్స్, సాస్‌లు, ఫుడ్ కలర్స్, టీ పొడి, చక్కెర, నిమ్మ ఫ్లేవర్లు తదితర పదార్థాలు ఉన్నాయి.అనుమానాస్పదంగా గుర్తించిన ఐదు ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాల విశ్లేషణకు పంపించారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించిన రెండు ఆహార వ్యాపార సంస్థలకు మెరుగుదల నోటీసులు జారీ చేయాలని అధికారులు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు వ్యాపారులకు, వీధి ఆహార విక్రేతలకు అవగాహన కల్పించారు.ఫుడ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొందాలని, వాడే నూనెలను అనుమతించిన పరిమితిలోనే వినియోగించాలని సూచించారు. టీ పొడిలో రంగులు కలపరాదని హెచ్చరించారు. ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ విధానాన్ని పాటిస్తూ పాత స్టాక్‌ను ముందుగా వినియోగించాలని తెలిపారు.పండ్ల పక్వానికి కార్బైడ్ వినియోగం పూర్తిగా నిషేధమని, కేవలం ఎథిలీన్ సాచెట్ల ద్వారా మాత్రమే సురక్షిత పక్వ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఆహార పదార్థాల ప్యాకింగ్‌కు పాత వార్తాపత్రికలను ఉపయోగించరాదని, లూజ్ ఆయిల్స్ వినియోగం తగ్గించాలని, పరిశుభ్రమైన నిల్వ, శుభ్రమైన ఆహార తయారీ, సరైన హ్యాండ్లింగ్ పద్ధతులు పాటించాలని సూచించారు. ప్రజలు కూడా ఆహారం కొనుగోలు చేసే సమయంలో పరిశుభ్రత, నిల్వ విధానం, గడువు తేదీలు తప్పనిసరిగా పరిశీలించాలని అధికారులు సూచించారు. అనుమానాస్పద ఆహార పదార్థాలు కనిపించినట్లయితే ఫుడ్ సేఫ్టీ శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ..



మంచిర్యాల (లోకల్ గైడ్)మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 24వ రోజు ఆదివారం వివిధ ప్రాంతాల్లో ఉచిత అంబలి పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వేసవికాలం పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్టాండ్,మార్కెట్,ఐబి చౌరస్తా,హమాలీవాడ,సిసిసి కార్నర్,శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో,లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద పలువురు మున్సిపల్ కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బాటసారులకు అంబలి పంపిణీ చేశారు.

## బోయిన్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై అడిషనల్ కలెక్టర్ పర్యవేక్షణ



మిడ్జిల్ మే 19(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాల పురోగతి, పనుల నాణ్యత, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.



నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన పేద కుటుంబాలకు త్వరితగతిన అందించాలని అధికారులకు సూచించారు.తనిఖీ కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీడీవో గీతాంజలి , హౌసింగ్ ఏఈ , ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంగారు, అలాగే గ్రామ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరై గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల పరిస్థితులను అధికారులకు వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు

## పేద కుటుంబానికి అండగా నిలిచిన మంచిర్యాల ఎమ్మెల్యే....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ కు చెందిన పి రిహంషిత అనారోగ్య ఆసుపత్రిలో చేరింది.ఈ మేరకు కుటుంబ సభ్యులు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ను సంప్రదించి ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు.వెంటనే ఆయన ఆమె ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 2లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు.మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆమె కుటుంబ సభ్యులకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి అందజేశారు.సకాలంలో స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మెడికల్ షాపుల బంద్ నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు అత్యవసర

## మందులు అంతరాయం కలుగకుండా ఏర్పాటు చేస్తాం.

## జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 19. (లోకల్ గైడ్ )దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన ఆల్ ఇండియా కెమిస్టుల మెడికల్ షాప్ ల బంద్ నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు అత్యవసర మందుల సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలోని అన్ని పట్టణాలలో మెడికల్ షాపుల యాజమాన్యాలకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రధాన పట్టణాలలో కనీసం రెండు, చిన్న పట్టణాలలో ఒక ప్రైవేట్ మెడికల్ షాప్ తెరిచి ఉంచి, అవసరమైన సేవలు అందించాలని సూచనలు జారీ చేశారు. అన్ని పట్టణాలలో కనీసం ఒక మెడ్ ప్లస్ ఫార్మసీ, అప్పల్లో ఫార్మసీ లు తెరిచి ఉంటాయి.అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల అనుబంధ ఫార్మసీలు అత్యవసర సేవల నిమిత్తం సాధారణంగా యధావిధిగా పనిచేయనున్నవని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా అవసరమైన మందులను సాధారణ విధంగానే కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో లేదా మందుల లభ్యతకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే కింది నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్‌కు ఘన సన్మానం

బీసీలు, యాదవుల అభివృద్ధికి కృషి చేయాలని బేరి రామచంద్ర యాదవ్ విజ్ఞప్తి



శేరిలింగంపల్లి, మే 19 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్ ని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా యాదవ సంఘం, బీసీ నాయకులు, యువజన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో యాదవ సమాజానికి చెందిన పేద ప్రజల సమస్యలను గుర్తించి వారికి అండగా నిలవాలని కోరారు. సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకొని బీసీల సంక్షేమం కోసం పనిచేస్తూ మంచి పేరు సంపాదించు కోవాలని రఘునాథ్ యాదవ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, సందీప్ యాదవ్, నవీన్ యాదవ్, రాజు గౌడ్, రాజు యాదవ్, సాయి, గౌస్, వెంకట్, చింటూ సందీప్, పరమేష్, గణేష్ యాదవ్, సాయి యాదవ్, మల్లయ్య యాదవ్, భాస్కర్ యాదవ్, శశి యాదవ్ తదితరులు పాల్గొని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతాలకు చెందిన బీసీ సంఘాల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు హాజరై రఘునాథ్ యాదవ్‌కు అభినందనలు తెలిపారు.

## రూ 85 లక్షలతో పలు సీసీ రోడ్ల పనులకు శ్రీకారం ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపహాడ్ : లోకల్ గైడ్ : బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రజాప్రభుత్వం సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సారపాక, గాంధీనగర్, భాస్కర్ నగర్ గ్రామాల్లో ప్రజలకు మెరుగైన రవాణా, ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు సుమారు రూ.85 లక్షల అంచనావ్యయంతో నిర్మించనున్న పలు సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారుల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల అధికారులు, స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి,అమలు చేయాలి

పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు

వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డి కి పి.డి.ఎస్.యు.వినతి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే19(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ సమగ్ర చట్టం రూపొందించి, పకడ్బందీగా అమలు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) వరంగల్-హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ బాలసముద్రంలో గల వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ (హైస్కూల్స్ అండ్ కాలేజీ) విద్యాసంస్థల యాజమాన్యాలు సామాన్య, మధ్యతరగతి ప్రజల అమాయకత్వాన్ని, ఆశలను, ఆసరాగా చేసుకుని అడ్డు అదుపు లేకుండా, రకరకాల పేర్లతో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చి వేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసం, ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తూన్న ఫీజుల భారాన్ని మోయలేక ఉన్న కొద్దిపాటి ఆస్తిపాస్తులను సైతం అమ్ముకుంటూ ఆర్థికంగా, మానసికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి అదనపు సెక్షన్లు, బ్రాంచ్ లు నెలకొల్పుకుంటున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా వారి ఫీజుల దోపిడీకి కొమ్ముకాస్తూన్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నుండి ప్రజలను రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఫీజుల భారం తొలగించేందుకు, విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కమిటీ వేశారని గుర్తు చేశారు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థుల చదువుల కొనసాగింపుకు ఫీజులు భారం కాకుండా చూసిన చరిత్ర ప్రజలందరూ ఎప్పటికీ మరిచిపోలేరని గుర్తు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఫీజుల భారంతో ఆర్థికంగా చితికిపోతున్న విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా త్వరలోనే ప్రజలందరికి ఫీజుల భారం నుండి విముక్తి కల్పించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, చదువుల కొనసాగింపు విషయంలో ఏ ఒక్కరు ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్-హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు పి.అనూష, జిల్లా నాయకులు వంశీ, డి.వినయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడులో “జన్ భాగిదారి” ఆరోగ్య శిబిరం విజయవంతం



భద్రాచలం : లోకల్ గైడ్ : “జన్ భాగిదారి – సబ్సే దూర్, సబ్సే పెహ్లే” కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో పీఎం-జన్మన్ అండ్ డీఏ-జేజీయూఏ పథకాల కింద చీమలపాడు గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులకు సికిల్ సెల్ ఎనీమియా, రక్తపోటు, మధుమేహం, క్షయవ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించారు. తలసేమియా, అసంక్రమిత వ్యాధులు, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సూచనలు అందించారు. చర్ల వైద్యాధికారి డాక్టర్ హారిక మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆశయానికి అనుగుణంగా అందరికంటే దూరంగా ఉన్న గిరిజన ప్రాంతాలకు ముందుగా ఆరోగ్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మే 25 వరకు గుర్తించిన అన్ని గిరిజన గ్రామాల్లో ఈ ఆరోగ్య శిబిరాలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారి రామలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకుడు రామ్ ప్రసాద్, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు గోపి, ఆరోగ్య సహాయకులు హేమావతి, ధర్మారావు, సౌజన్య, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎండకాలంలో గొలుసు దొంగలపై సిద్దిపేట పోలీసుల డీకాయ్ ఆపరేషన్

రాత్రివేళ గ్రామాల్లో సామాన్యుల్లా నిఘా.. ముఠా అరెస్ట్ చేసి బంగారు ఆభరణాల స్వాధీనం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 19:సిద్దిపేట పోలీసులు ప్రత్యేక “డీకాయ్ ఆపరేషన్” చేపట్టారు దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్ స్వయంగా గ్రామాల్లో పర్యటించి ఒక గ్రామస్థుడి ఇంటి వద్ద రాత్రి గడిపి భద్రతా పరిస్థితులను పరిశీలించడం స్థానికుల్లో విశ్వాసాన్ని పెంచింది ఎండకాలంలో ఇళ్ల ముందు, బయట మరియు బాల్కనీల్లో పడుకునే ప్రజలను టార్గెట్ చేస్తూ గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థులను అదుపు చేసేందుకు సిద్దిపేట పోలీసులు ప్రత్యేక “డీకాయ్ ఆపరేషన్” చేపట్టారు. ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాల్లో రాత్రివేళ ప్రత్యేక నిఘా నిర్వహిస్తున్నారు.ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీస్ సిబ్బంది సామాన్య ప్రజల్లా గ్రామాల్లో ఇళ్ల ముందు పడుకుంటూ దొంగల కదలికలపై నిశితంగా గమనిస్తున్నారు.ఇటీవల నమోదైన గొలుసు దొంగతనం కేసులను పోలీసులు విజయవంతంగా ఛేదించి, ఒక వ్యవస్థీకృత ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ముఠా పొలాలు, బైపాస్ రోడ్ల మార్గంగా గ్రామాల్లోకి ప్రవేశించి ఒంటరి ఇళ్లను లక్ష్యంగా చేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి, వారి వద్ద నుంచి దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయడానికి పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. స్థానిక యువతతో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాత్రివేళ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద కదలికలపై వెంటనే సమాచారం అందించేందుకు వాట్సాప్ గ్రూపులను కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామాల్లో డప్పు చప్పుళ్ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రజలకు పలు సూచనలు చేశారు. రాత్రివేళ బయట పడుకోవడం మానుకోవాలని, ఇంటి తలుపులు, కిటికీలు భద్రంగా మూసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా ‘డయల్ 100’కు కాల్ చేయాలని కోరారు.“మీ భద్రతే మా ప్రాధాన్యత -- కానీ మీ అప్రమత్తతే మీ ఉత్తమ రక్షణ” అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఖాళీలు భర్తీ చేయాలి

ఆర్డీఓ కాంగ్రెస్ నాయకుల వినతి



నారాయణపేట మే 19: మాగనూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పించారు.కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,సీనియర్ అసిస్టెంట్, సర్వేర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు.ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆర్డీవోాం విన్నవించారు. అదేవిధంగా మాగనూర్, కృష్ణ మండలాలలో కొత్తగా రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో మాగనూరు మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్,మక్తల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు హంతకుల సభ.డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 19 . (లోకల్ గైడ్).నిన్న బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జరిగిన సభను చూస్తే రైతు హంతకుల సభను తలపించిందని డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఎద్దేవా చేశారు.10 సంవత్సరాలు తెలంగాణలో పాలన చేసిన కేసీఆర్ మరియు వారి చెంచాలు రైతులకు ద్రోహం చేసి వారికి ఖజానా నింపుకున్నారని ఆయన ఆరోపించారు. ఏక కాలంలో రైతులకు లక్ష రూపాయల “రుణమాఫీ” అంటూ రైతులను ముంచిన హంతకులనీ అన్నారు. బిఆర్ఎస్ పాలనలో సుమారు పదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని కల్లాల వద్ద రైతులు చనిపోయిన సంఘటనలు నేటికీ గుర్తుకు ఉన్నాయన్నారు. ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసి హింసించిన సంఘటనలు ప్రజలు మర్చిపోలేదన్నారు. “వరి వేస్తే ఉరి” అని రైతులను మోసం చేసింది కెసిఆర్ కాదా. మోడీ లాంటి పాసిస్టు రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువస్తే వారికి వంత పాడింది కెసిఆర్. నల్గొండ జిల్లాలో మిల్లర్లతో కుమ్మక్కై వంద కోట్లు సంపాదించింది ఆనాటి మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే. వారి అక్రమ దందాకు సీఎం రేవంత్ రెడ్డి చెక్ పెట్టి సన్న బియ్యం ఇస్తున్నారని గుర్తుకు చేశారు. దేశభక్తుడు, నిజాయితీపరుడైన మంత్రి ఉత్తంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించం బిఆర్ఎస్ నాయకుల నాలుక తెగ కోస్తాం అని హెచ్చరించారు .ఆరుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించిన ఉత్తంకుమార్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలని తప్పుతోవ పట్టించాలని చూస్తుందని అన్నారు. ప్రజానాయకునిగా అందరి మన్ననలు పొందిన ఉత్తంకుమార్ రెడ్డి కాలిగోటికి బిఆర్ఎస్ నాయకులు సరిపోరు అన్నారు. ఉచిత కరెంటు ,2 లక్షల రుణమాఫీ, ప్రతి క్వింటాకు 500 బోనస్ తీసుకువచ్చి దేశ చరిత్రలో నిలిచిపోయిన పాలన అందిస్తున్నది రేవంత్ సర్కార్ అని కొనియాడారు. అవినీతి ఆరోపణలతో ఉద్యోగాలు కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ఉద్యోగాలు పోయిన వజీబ్ దారులు మీటింగ్ పెట్టారని అన్నారు.75% వరి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని ఈనెల 25వ తేదీ లోపు 100% పూర్తి చేస్తామన్నారు.48 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు రాత్రి పగలు లేకుండా ఐకెపి సెంటర్స్ సందర్శించి రైతులకు భరోసా ఇస్తున్నారని అన్నారు ఇస్తున్నారని అన్నారు. రైతులు, నిరుద్యోగులు,మహిళలు, మధ్యతరగతి ప్రజల దీవెనలతో 2029లో మరోసారి తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రానున్నాదని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ద్రోహులు,రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు, ఇసుక మరియు భూ దోపిడీ దారుల హంతకులతో కలుషితం అయిన బిఆర్ఎస్ అసలు సిసలైన సంకర జాతి గాళ్లదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ అరాచక పాలనకు వ్యతిరేకంగా కొట్లాడి సీఎం కూర్చి ఎక్కిన బాహుబలి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఫామ్ హౌస్ లో ఉండి రాజకీయంగా దివాళ తీసిన బిఆర్ఎస్ యజమాని మళ్ళీ తెలంగాణలో అధికారంలోకి రారని, 2029లో బిఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాల రవీందర్ రెడ్డి, బోడ స్వామి,పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్,మధగోని వెంకన్న, వావిళ్ళ దేవదాస్, నాగరాజు,పొట్ట మధు, శరత్, వినీత్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.



# మహారాష్ట్ర నుండి తెలంగాణకు నకిలీ విత్తనాలు అక్రమ రవాణా...

30.7టన్నుల విత్తనాలు స్వాధీనం....

21.49 లక్షల విలువైన నకిలీ వరి విత్తనాలు స్వాధీనం...





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను కోటపల్లి పోలీసులు గుర్తించారు.సరైన అనుమతులు,బిల్లులు లేకుండా మహారాష్ట్ర నుండి లారీలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 30.7టన్నులు వరి విత్తనాలను రాపన్‌పల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.వీటి విలువ సుమారు 21లక్షల 49వేలు ఉంటుందని జైపూర్ ఎసిపి ఎ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు కోటపల్లి మండల వ్యవసాయ అధికారి సాయికృష్ణ రెడ్డి ఇచ్చిన ముందస్తు సమాచారం,ఫిర్యాదు మేరకు కోటపల్లి ఎస్ఐ ఆధ్వర్యంలో రాపన్‌పల్లి చెక్‌పోస్ట్ వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.మహారాష్ట్రలోని సిరోంచా ప్రాంతం నుండి తెలంగాణలోని మనకొండూర్ వైపు వెళ్తున్న టిఎస్29 టిబి 6555 నంబర్ గల లారీని ఆపి తనిఖీ చేశారు.లారీలో ఉన్న భారీ వరి విత్తనాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు,అధికారిక లేబుల్స్, ధృవీకరణ పత్రాలు,బిల్లులు లేవని గుర్తించారు.విత్తనాల ప్యాకింగ్ కూడా చట్టబద్ధంగా లేకపోవడంతో వాటిని సీడ్స్ యాక్ట్1966,సీడ్ కంట్రోల్ ఆర్డర్1983 నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు నిర్ధారించి సీజ్ చేశారు.విత్తనాల నాణ్యతను పరిశీలించేందుకు నమూనాలను హైదరాబాద్‌లోని ప్రభుత్వ అనుమతి పొందిన డీఎన్‌ఏ ఎఫ్‌పీ,టీసీఎం ల్యాబ్ కు పంపినట్లు ఎసిపి తెలిపారు.లారీ డ్రైవర్ కట్ల భద్రయ్య,సీడ్ ఆర్గనైజర్ నిమ్మటి సతీష్,సోనం సీడ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి ఎన్ వి రామకృష్ణ,లారీ యజమాని పోలవేణి రాజేష్ లపై కోటపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎసిపి తెలిపారు.లాభార్జనే ధ్యేయంగా నకిలీ,అనుమతులు లేని విత్తనాలను రైతులకు విక్రయించి మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇలాంటి విత్తనాల వల్ల పంటలు పండక రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయి,చివరకు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని,కాబట్టి రైతులు విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల వద్ద,ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి,తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఎసిపి రైతులకు సూచించారు.ఈ సమావేశంలో చెన్నూర్ రూరల్ సిఐ ఆర్ కృష్ణ,కోటపల్లి ఎస్ఐ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో వరుస దొంగతనాల ముఠా అరెస్ట్

కొమురవెల్లి, బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో 6 చోరీ కేసుల ఛేదన.. బంగారం, వెండి నగలు స్వాధీనం






సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 19:సిద్దిపేట జిల్లాలో కొమురవెల్లి, బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ తెలిపారు. రాత్రి వేళల్లో తాళం వేసిన ఇండ్లు, ఇంటి బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని నిందితులు వరుస చోరీలకు పాల్పడినట్లు విచారణలో అంగీకరించినట్లు వెల్లడించారు.అదనపు డీసీపీ కుశాల్కర్ పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్లు పెండ్యాల దేవేందర్, రవీందర్, సిద్దిపేట రూరల్ సీఐ విద్యాసాగర్, చేర్యాల సీఐ రమేష్, కొమురవెల్లి ఎస్ఐ మహేష్, బెజ్జంకి ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. వేచరేణి గ్రామ పరిధిలోని గుర్జకుంట కమాన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ అయిన నిందితులు నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట్ మండలానికి చెందిన ముడావత్ కాల్య, ముడావత్ పాండు, ముడావత్ చందు అలియాస్ చంద్రుగా గుర్తించారు. వీరి నుంచి 9 తులాల బంగారు నగలు, 12 తులాల వెండి నగలు, ఒక మారుతీ షిఫ్ట్ డిజైర్ కారు, రెండు సెల్ ఫోన్లు, ఒక చేతి గడియారం, స్క్రూ డ్రైవర్, ఇనుప రాడ్ స్వాధీనం చేసుకున్నారు.కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు కలిపి మొత్తం ఆరు దొంగతనాలకు ఈ ముఠా పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై గతంలో కూడా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు.తేదీ 14-05-2026న కిష్టంపేట గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకుని, ఇనుప రాడ్, స్క్రూ డ్రైవర్ సహాయంతో తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఒక తులం బంగారు గొలుసు, రెండు చేతి గడియారాలను దొంగిలించిన కేసును పోలీసులు ఛేదించినట్లు వెల్లడించారు.ఈ కేసులతో పాటు వరుస దొంగతనాలకు పాల్పడిన ముఠాపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి మొత్తం 6 కేసులను ఛేదించిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## బడిబాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరగాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ టౌన్ రిపోర్టర్,మే19(లోకల్ గైడ్ న్యూస్):బడిబాట కార్యక్రమ నిర్వహణపై డీఈవో, ఎంఈవోలతో కలెక్టర్ సమీక్ష సమావేశం,హనుమకొండ, జిల్లాలో బడిబాట కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను గణనీయంగా పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 16వ తేదీ నుంచి జూన్ 19 వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాల పురోగతిపై జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కనీసం పది శాతం పెరిగేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, వార్డు సభ్యులు, మండల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను బడిబాట కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, సురక్షిత వాతావరణం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో గతంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నమోదు తక్కువగా ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ అందిస్తున్నందున, అర్హులైన ప్రతి విద్యార్థికి ఈ సౌకర్యం చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రతి చిన్నారి విద్యాభ్యాసంలో భాగస్వామి కావాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు సంయుక్తంగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు .పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో భవనాలకు రంగులు వేయడం, పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయడం వంటి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.అదేవిధంగా యూడైస్ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల అర్హతలు, అనుమతులు, ఫీజుల నిర్మాణం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్న విషయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని డీఈవో, ఎంఈవోలను ఆదేశించారు.జిల్లాలో కొనసాగుతున్న జనగణన కార్యక్రమంలో ఎన్యూమరేటర్లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు గృహాల లెక్కింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, బడిబాట కార్యక్రమ కమ్యూనిటీ కోఆర్డినేటర్ సుమా, జీసీఈవో సునీత, జిల్లాలోని 14 మండలాల ఎంఈవోలు, పలువురు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతిలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోండి

మిల్లుల్లో హమాలీలను పెంచి షిఫ్ట్‌ల వారీగా పని చేయించాలి: కలెక్టర్ కె హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 19:మంగళవారం చేర్యాల మండలం వీరన్నపేటలోని శివసాయి బాలాజీ రైస్ మిల్‌లో ధాన్యం దిగుమతి ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా దిగుమతి జరగాలని సూచించారు.మిల్లుల్లో ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకుని ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.ధాన్యం దిగుమతిలో ఎలాంటి జాప్యం జరగకుండా హమాలీల సంఖ్యను పెంచి, షిఫ్ట్‌ల వారీగా పని చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో స్థానికంగా పనిచేసే హమాలీలను సమకూర్చి, ఆయా కొనుగోలు కేంద్రాల వద్దనే పని చేయించేలా చర్యలు తీసుకుంటే మిల్లుల్లో ఆలస్యం ఉండదన్నారు. ఈ బాధ్యతను స్థానిక తహసీల్దార్ పర్యవేక్షించాలని సూచించారు.అలాగే ధాన్యం దిగుమతి పూర్తికాగానే మిల్లర్ అక్నాలెడ్జ్‌మెంట్, ట్రక్ షీట్ జనరేషన్, ఓపీఎంఎస్ అప్‌లోడ్ వంటి ప్రక్రియలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ మండలంలో గ్రామాభివృద్ధి పనులపై జాయింట్ కలెక్టర్ సమీక్ష



మిడ్జిల్ మే 19(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలంలోని గ్రామాల అభివృద్ధి పనులు, సమస్యలు మరియు పెండింగ్ అంశాలపై జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంగళవారం మిడ్జిల్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో నవీన్ , తాసిల్దార్ రాఘవేందర్ రెడ్డి, ఎంపీడీవో గీతాంజలి, ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి పాల్గొని గ్రామాల అభివృద్ధికి సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు.గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఆయా గ్రామాల సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్, ఆర్డీవోలను నాయకులు సన్మానించారు.ఈ కార్యక్రమం మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మాది సర్పంచ్ శారద వెంకటయ్య, మల్లికార్జున్ రెడ్డి, సాయిలు, బాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ ఎడ్ల శంకర్, రాజు నాయక్, ధర్మానాయక్, శ్రీశైలం యాదవ్, ప్రశాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ శీను నాయక్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, టైగర్ జంగయ్య, కోట్ల పర్వతాలు, భాస్కర్ నాయక్, కుమార్ నాయక్, మధు నాయక్ లతోపాటు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే ఖరీఫ్‌లో సన్న వడ్లు సాగు చేయాలి

ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.. రైతులు అధైర్యపడొద్దు: కలెక్టర్ కె హైమావతి






సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 19:వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులు సన్న వడ్ల సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి పిలుపునిచ్చారు.మంగళవారం చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మక్కలు, వరి ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతుందని గమనించి, ఏఎంసీలో షెడ్ ఉన్న ప్రాంతంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.షెడ్‌లో ఉన్న వరి, మక్కలను వెంటనే కాంటా చేసి కొనుగోలు చేసి శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఎంసీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలించిన ధాన్యాన్ని ఇక్కడ దిగుమతి చేసి సివిల్ సప్లై అధికారుల సమక్షంలో భద్రపరచనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఎవరూ అధైర్యపడవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. గత మూడు సీజన్‌లుగా దొడ్డు రకం వడ్లు అధికంగా పండించడం వల్ల గోదాములు, మిల్లుల్లో నిల్వ సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. అందుకే రైతులు వచ్చే ఖరీఫ్‌లో సన్న వడ్లు పండిస్తే, ఆ ధాన్యాన్ని రేషన్ దుకాణాలకు పంపిణీ చేయనున్నట్లు రైతులకు వివరించారు.

# బ్యాంకుల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట మే 19:బ్యాంకుల వద్ద భద్రత చర్యలు తప్పనిసరి పాటించాలని టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని మంగళవారం వివిధ బ్యాంకుల వద్ద టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి, బ్యాంకు అధికారులకు మరియు ఖాతాదారులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. బ్యాంకులకు వచ్చే ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ నగదు, ఆభరణాలు మరియు వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితంగా కాపాడుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్యాంకుల వద్ద ఇటీవల మోసాలు, చోరీలు, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఓ టి పిలు, ఏ టి ఎం పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. అపరిచిత వ్యక్తులు సహాయం చేస్తామని చెప్పి ఏ టి ఎం కార్డులు తీసుకోవడం, ఫోన్‌లో వివరాలు అడగడం వంటి ఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.బ్యాంకులకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లే వారు లేదా తీసుకువచ్చే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే పోలీసుల సహాయం పొందవచ్చని చెప్పారు. బ్యాంకుల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా బ్యాంకు అధికారులు బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని, సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. బ్యాంకుల వద్ద పార్కింగ్ ప్రాంతాల్లో కూడా పర్యవేక్షణ పెంచాలని తెలిపారు.ప్రజలు నగదు లావాదేవీల సమయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, మోసగాళ్ల మాటలకు మోసపోవద్దని ఎస్ఐ హెచ్చరించారు. సైబర్ మోసాల బారిన పడిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట టౌన్ పోలీస్ సిబ్బంది, బ్యాంకు మేనేజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

# ఈ నెల 22వ తేదీన నిర్వహించే జిల్లా మహా సభను విజయవంతం చేయాలి - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న నిర్వహించే జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో జూమ్



మీటింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మే 22వ తేదీన జిల్లాస్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు రంగారెడ్డి జిల్లాలో జిల్లాస్థాయి సభను నిర్వహించేందుకు అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి సభను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి సభలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాస్థాయి సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించడంతో పాటు ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పై చర్చించాలన్నారు. జిల్లాస్థాయి సభలో ఆర్డీఓలు, తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ జూమ్ మీటింగ్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, డీఆర్ఓ శారద, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, డిపిఓ సురేశ్ మోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి.....

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భుక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,మే19(లోకల్ గైడ్ న్యూస్):ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది, ముందుగా సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, భుక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సహచరులు పుచ్చలపల్లి సుందరయ్యను "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచే వారని అన్నారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరత తో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలియజేశారు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు గొప్ప కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్లి ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్ననలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్ల లలో ముఖ్యులు సుందరయ్య ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు అన్నారు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని తెలిపారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు,పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారని అన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు, ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బుర్రి ఆంజనేయులు, లక్క రాజు, రుద్రారపు లక్ష్మి, ఉదయగిరి సరిత, గణిపాక విలియం కేరి , మోగులోజు శారదా, దాసరి నరేష్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలి : ఐటీడీఏ డీడీ

## సర్ మ్యాపింగ్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్



భద్రాచలం : లోకల్ గైడ్ : భద్రాచలం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు 2002 సంవత్సరానికి అర్హత కలిగిన ఓటర్లు ప్రస్తుతం ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సర్ మ్యాపింగ్ ద్వారా సరిచూసుకోవాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ సూచించారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనల మేరకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఐటీడీఏ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని తెలిపారు. పేర్లు లేకపోతే సంబంధిత ఆధారాలతో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. తమ కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ఓటర్లకు కూడా ఈ విషయాన్ని తెలియజేసి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయించేలా సహకరించాలని కోరారు. ప్రస్తుతం భద్రాచలంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం కొనసాగుతోందని, ఈ క్రమంలో బీఎల్వోలు తమ పరిధిలోని వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తే రెవెన్యూ అధికారులు వాటిని పరిష్కరించి తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా సహకరిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు నమోదు చేసుకునేలా రెవెన్యూ అధికారులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, గురుకులం ఆర్సీవో అరుణకుమారి, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, ఎల్టీఆర్‌డీటీ మణిధర్, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రైబల్ మ్యూజియం కళాఖండాలు అద్భుతం : గిరి దర్శక్ బృందం

## ఆదివాసీ సంస్కృతిని భావితరాలకు చేరవేస్తున్న ట్రైబల్ మ్యూజియం




భద్రాచలం : లోకల్ గైడ్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) : భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని గిరి దర్శక్ రోల్ టూరిస్ట్ గైడ్ ఉబ్బమోహన్‌రావు అన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా వారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మ్యూజియాన్ని రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ఆయన అభినందించారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పౌర రక్షక శాఖ ఆధ్వర్యంలో గిరి దర్శక్ శిక్షణ పొందుతున్న టూరిస్ట్ గైడ్ సభ్యులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించారు. మ్యూజియంలో ప్రదర్శించిన ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, కళాకృతులు, గిరిజన క్రాఫ్ట్ తయారీ విధానాలను వారు ఆసక్తిగా పరిశీలించారు. మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి సేకరించిన పురాతన వస్తువులను భావితరాలకు పరిచయం చేసే విధంగా మ్యూజియంలో ప్రదర్శించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఆహార సేకరణకు ఉపయోగించే పరికరాలు, నీటిని నిల్వ చేసుకునే సొరకాయ బుర్రలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని తెలిపారు. ఆదివాసీలు ఆధునిక పోకడలకు దూరంగా ఉండి పర్యావరణ హిత వస్తువులను నిత్య జీవితంలో వినియోగించడం గొప్ప విషయమని గిరి దర్శక్ బృందం అభిప్రాయపడింది. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇన్‌చార్జి వీరాస్వామి, మాధవి, స్రవంతి, సందీప్ కుమార్, ఉదయ్ కుమార్, రవి, ముత్యాలరావు, దేవా, వర్ష సందీప్, అపక సాంబ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు పంపించాలి.


జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 19. (లోకల్ గైడ్) ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారంఆయన పి.ఏ.పల్లి మండలం అంగడిపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలు, తరలింపు ప్రక్రియపై సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతూ ఇంకా ఎంత ధాన్యం మిగిలి ఉందని ?ధాన్యం తరలింపులో ఎందుకు జాప్యం జరుగుతోందని కలెక్టర్ ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేసేందుకు అవసరమైన లారీలు, హమాలీల లాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. తహసిల్దార్ జయశ్రీ,ఏవో పాండు, సీఈఓ ప్రభాకర్, సర్పంచ్ చిరంజీవి నాయక్ ,సెంటర్ నిర్వాహకులు మహేష్, తదితరులు వెంట ఉన్నారు .



## ప్రపంచ తెలుగు ఏడవ సాహిత్య మహాసభలు ఆహ్వానం అందుకున్న కవి నాల్లం శ్రీనివాస్



తొర్రూర్ (లోకల్ గైడ్ )చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో చైతన్య సారస్వత పరిషత్ అధ్యక్షులు కిమ్స్ మరియు గ్లోబల్ యూనివర్సిటీ అధినేత శ్రీ కె వి వి సత్యనారాయణ రాజు ( శ్రీ చైతన్య రాజు), అక్షర తపస్వి సాహిత్య భూషణ్ నిరంతర సాహితీ యోధుడు కళా రత్న శ్రీ కత్తిమండ ప్రతాప్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం ( రాజమండ్రి) నగరంలోని కిమ్స్ గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా 2026 జూన్ 6, 7, తేదీలలో శని ఆదివారం రోజులలో జరిగే ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు కార్యక్రమంలో పాల్గొనేందుకు కవి మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ ఆహ్వానం అందుకున్నారు. ఈ సందర్భంగా నాల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ మా సేవలను గుర్తించి నాలో ఉన్న ప్రతిభను వెలిగెత్తి చాటేందుకు ప్రోత్సాహం ఇస్తూ ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ టీ పార్థసారథి, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జి ఈశ్వరీ భూషణం, ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న చైతన్య సారస్వత పరిషత్ అధ్యక్షులు, కిమ్స్ మరియు గ్లోబల్ యూనివర్సిటీ అధినేత శ్రీ కె వి వి సత్యనారాయణ రాజు ( శ్రీ చైతన్య రాజు) శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు అక్షర తపస్వి సాహిత్య భూషణ్ నిరంతర సాహితీయోధుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళా రత్న అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కుమార్ లకు ఈ కార్యక్రమ సమన్వయకర్త నాగమణి శేఖర్( హర్ష రాక్స్ ) తదితర నిర్వాహక పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. తెలుగు భాషను బ్రతికించేందుకు కవులలో ఉన్న ప్రతిభను వెలుగెత్తి చాటేందుకు నిరంతరం సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అని కొనియాడారు.

## నకిలీ మ్యాట్రిమోని ప్రొఫైల్‌లతో మహిళలను మోసం చేసిన

నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు

వివిధ మ్యాట్రిమోని యాప్‌లలో నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించి మహిళలను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

-సైబర్ క్రైమ్ డిసిపి..సాయి మనోహర్




సైబరాబాద్, మే 19, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వివిధ మ్యాట్రిమోని యాప్‌లలో నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించి మహిళలను మోసం చేస్తున్న ఓ నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వివాహాల పేరుతో మహిళలను నమ్మించి డబ్బులు, బ్యాంకు వివరాలు మోసపూరితంగా సేకరించిన ఘటనలను పోలీసులు ఛేదించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, పోలీసుల విచారణలో నిందితుడిగా గుర్తించిన వ్యక్తి మండ వెంకట కామేశు, స్వగ్రామం ఉండ్రాజవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. నిందితుడు తెలుగు మ్యాట్రిమోని, రెడ్డి మ్యాట్రిమోని, బ్రాహ్మణ మ్యాట్రిమోని, కమ్మ మ్యాట్రిమోని తదితర మ్యాట్రిమోని యాప్‌లలో తాను ధనికుడు, స్థిరపడిన వ్యక్తినని చూపిస్తూ నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించినట్లు పోలీసులు వెల్లడించారు. వివాహ సంబంధాల కోసం చూస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని, వాట్సాప్ కాల్స్, ఇన్‌స్టాగ్రామ్ చాట్స్, భావోద్వేగపూరిత సంభాషణల ద్వారా వారి నమ్మకం పొందిన అనంతరం డబ్బులు పంపించాలని, క్రెడిట్ కార్డు వివరాలు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వాలని మోసపూరితంగా ప్రలోభపెట్టినట్లు విచారణలో తేలింది. మోసం చేసి సేకరించిన డబ్బును గోవాలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, క్యాసినోలకు వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మ్యాట్రిమోని మోసాలు, చీటింగ్ కేసులకు సంబంధించి నిందితుడిపై దాదాపు 20 కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. మ్యాట్రిమోని, సోషల్ మీడియా వేదికలలో అపరిచితులతో మాట్లాడే టప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఫోటోలు, ఉద్యోగ వివరాలు, విలాసవంతమైన జీవనశైలిని చూసి మాత్రమే నమ్మకూడదు. ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, క్రెడిట్, డెబిట్ కార్డు వివరాలు ఎవరికీ పంచుకోకూడదు. వివాహ సంబంధాల విషయంలో వ్యక్తుల వివరాలు పూర్తిగా ధృవీకరించుకోవాలి. ఏవైనా సైబర్ మోసాలు జరిగితే సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా జిల్లా పరిదిలో జిల్లా స్తాయీ సభను ఏర్పాటు చేయాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్, తెలంగాణ :వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారము వీడియో కాన్ఫరెన్సు హాలు లో వివిధ శాఖ ల జిల్లా అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిదిలో ఉన్న జిల్లాలో ఉండే వివిధ శాఖ ల అధికారులు జిల్లా స్థాయీ డేటా ఇవ్వాలని,వివిధ శాఖ లలో ప్రభుత్వము చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలపై చేసిన పురోగతి పై వివరించాలని సూచించారు.ఇప్పటివరకు గ్రామ, మండల, నియోజకవర్గం పరిదిలో సభలు నిర్వహించామని, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యా వారోత్సవాలు , వెల్ఫేర్ వీక్, బడిబాట ,క్రీడలు, టూరిజం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా,రైతు భీమా , ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి , సన్నరకం వరికీ బోనస్, చేయూత పెన్షన్లు , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అన్ని పథకాలపై జరిగిన పురోగతి ని సంబంధిత శాఖ అధికారి చదివి వినిపించాలన్నారు. జిల్లా సభ నిర్వహణకు ప్రోటోకాల్ ప్రకారం అతిదులను ఆహ్వానించాలని, ప్రోటోకాల్ వంద శాతం అమలు చేయాలనీ జిల్లా సభ నిర్వహణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్ పి సి ఇ ఓ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , సి పి ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## వివోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

## - బంట్వారం తహసిల్దార్, ఎంపీడీఓలకు సమ్మె నోటీసు.

- మే 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక శాంతియుత సమ్మె.
- రూ.20 వేల కనీస వేతనం, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్.
- సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిక.




లోకల్ గైడ్/బంట్వారం:తెలంగాణ ఐకెపి వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బంట్వారం మండల తహసిల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విమలకు వివోఏలు సమ్మె నోటీసు అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మే 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక శాంతియుత సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. సమ్మె సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివోఏల జేఏసీ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సేవలకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఎస్ఈఆర్పి సీఈఓకు పలుమార్లు వినతిపత్రాలు, నోటీసులు ఇచ్చినా స్పందన రాలేదని తెలిపారు. అందుకే రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. వివోఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, ఎస్ఈఆర్పి ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే సామాజిక, ఆరోగ్య భద్రతా సౌకర్యాలు కల్పించడంతో పాటు జీవో 58ను రద్దు చేసి విధుల నిర్వహణకు ట్యాబ్ సౌకర్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏల జేఏసీ మండల అధ్యక్షులు వీరేశం, మచ్చేందర్, ప్రవీణ్, ఆశీరెడ్డి, మహేందర్, మొల్లప్ప, సునంద, లలిత, జ్యోతి, అనిత, నరేందర్, సోమ్లా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మంగవాయి, ఎదిర పేసా గ్రామసభలు రద్దు చేయాలి : జై ఆదివాసి యువశక్తి డిమాండ్

చట్ట విరుద్ధంగా పేసా తీర్మానాలు జరిగాయని ఆరోపణ



వెంకటాపురం : లోకల్ గైడ్ (ప్రతినిధి):ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మంగవాయి, ఎదిర గ్రామాల్లో నిర్వహించి ఆమోదించిన పేసా గ్రామసభలను తక్షణమే రద్దు చేయాలని జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షురాలు కొడిపె నయోమి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, పేసా చట్టంలోని సెక్షన్ 4(1) ప్రకారం ఆయా గ్రామాల్లో ఓటు హక్కు కలిగిన వారే గ్రామసభలో పాల్గొనాలని తెలిపారు. గ్రామసభను సర్పంచ్ అధ్యక్షతన లేదా ఆయన గైర్హాజరీలో పేసా ఉపాధ్యక్షుడు లేదా గ్రామ పెద్ద ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, ఓటు హక్కు లేని పేసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, మండల అధికారులు పాల్గొని చట్ట విరుద్ధంగా తీర్మానాలు చేయించారని ఆమె ఆరోపించారు. ఎన్నుకోబడిన పేసా కార్యదర్శి ద్వారా రికార్డు నిర్వహించకుండా, పేసా అధ్యక్షుడు, కార్యదర్శి సంతకాలు లేకుండానే గ్రామసభలను అక్రమంగా ఆమోదించారని విమర్శించారు. అమాయక గిరిజన ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ గ్రామసభలు నిర్వహించడం దురదృష్టకరమని పేర్కొన్న ఆమె, గిరిజనుల స్వయం నిర్ణయాధికారానికి అనుగుణంగా చట్టబద్ధంగా తిరిగి పేసా గ్రామసభలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే చట్ట విరుద్ధంగా జరిగిన ఈ తీర్మానాలు, సంబంధిత అధికారులపై న్యాయస్థానం మరియు జాతీయ ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను సత్కరించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్..



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ నియోజకవర్గ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులుగా ఎన్నికైన నాయకులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ ఘనంగా సన్మానించారు. కొత్త అధ్యక్షులతో షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంత ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. షాద్నగర్ మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ సుదర్శన్ గౌడ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, కొందుర్గు మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, చౌదరిగుడా మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, కొత్తూరు మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి, కేశంపేట మండల అధ్యక్షుడు రమేష్ లను ఆయన సత్కరించారు. అధ్యక్షులుగా ఎన్నికైన వారందరికీ అభినందనలు తెలిపారు..

## ఉద్యమకారుల గుర్తింపులో పారదర్శకత పాటించాలి కమిటీ సమన్వయంతో ముందుకు సాగాలి.

టీజేఏసీ పూర్వ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 19.( లోకల్ గైడ్)తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పూర్వ చైర్మన్ జి. వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కమిటీ వేసిన సందర్భంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ టీజేఏసి ఆధ్వర్యంలో ఆనాడు క్రియాశీలకంగా ఉద్యమంలో పాల్గొన్న వివిధ రంగాల కు సంబంధించిన ఉద్యమకారులతో మంగళవారం రెడ్ క్రాస్ భవన్ లో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసి ఉద్యమంలో నిస్వార్థంగా పాల్గొన్న అసలైన ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా గుర్తింపు ప్రక్రియ కొనసాగాలని ఆయన కోరారు. ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగ సంఘాలు, కళాకారుల జేఏసీ, సబ్బండ వర్గాల జేఏసీ, కుల సంఘాలు, న్యాయవాదుల జేఏసీ, విద్యార్థి సంఘాల జాక్, మహిళా సంఘాలు, వివిధ జిల్లాలలో ఏర్పడిన ఉద్యమ సంఘాల నుండి విస్తృత స్థాయిలో అభిప్రాయాలు, ప్రతిపాదనలు స్వీకరించాలని సూచించారు.ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రతి జిల్లాలో పర్యటిస్తూ ప్రత్యక్షంగా ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించాలని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పౌర సమాజం తరఫున పనిచేసిన మేధావులు, రచయితలు, జర్నలిస్టులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు తదితరుల సూచనలు కూడా తీసుకోవాలని పేర్కొన్నారు.అన్ని వర్గాల ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.మలిదశ తెలంగాణ ఉద్యమ కాలంలో ఏర్పడిన తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నడిపిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధుల సమాచారాన్ని ప్రామాణికంగా పరిగణించాలని ఆయన అభిప్రాయపడ్డారు.చరిత్రలో నిలిచే విధంగా త్యాగాలను గౌరవించాలి డాక్టర్ చెరుకు సుధాకర్ తెలంగాణ ఉద్యమ చరిత్ర, త్యాగాలు, పోరాట స్ఫూర్తి దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా నిజమైన ఉద్యమకారుల ఎంపిక జరగాల్సిన అవసరం ఉందనీ తెలంగాణ ఉద్యమ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు.ఉద్యమకారులను కనిపెట్టే పని నిజాయితీగా చేయాలని అన్నారు.1969 ఉద్యమకారుల కమిటీ ఒకటి ఉన్నది ముందుగా వారికి వైద్య అవసరాల కోసం అయినా పది కోట్ల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.అఖిలపక్షాలను పిలిచి వారి నుంచి కూడా అభిప్రాయాలను సేకరించాలన్నారు.ఉద్యమకారులకు ముందుగా ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేసి, అనంతరం సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించారు. విద్యార్థి లోకం,విద్యార్థి ఉద్యమకారులు తీవ్రంగా నష్టపోయినారని వారిని ప్రత్యేకంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, వైద్య సదుపాయాలు, పెన్షన్, విద్యా,ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యత కల్పించడం వంటి అంశాలను కూడా ప్రభుత్వం పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల త్యాగాలను చరిత్రలో నిలిచే విధంగా గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు చక్రహరి రామరాజు, గోలి అమరేందర్ రెడ్డి, బోనగిరి దేవేందర్, వైద్యుల సత్యనారాయణ, అంబటి నాగయ్య,వీరెల్లి చంద్రశేఖర్, ఇందూరి సాగర్, దూసరి కిరణ్ కుమార్, పందుల సైదులు, పన్నాల గోపాల్ రెడ్డి, పెరిక కరణ్ జయరాజు,రమేష్, శ్రవణ్ కుమార్, నల్ల సోమ మల్లయ్య,వెంకట్రామిరెడ్డి, తోట నరసింహ చారి, సంతోష్ రెడ్డి, చంద్రారెడ్డి, నరేంద్రబాబు, శ్రీనివాస్ రావు,దాసోజు లలిత, లక్ష్మీనారాయణ, భీమార్జున్ రెడ్డి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం చిన్నగంగారం గిరిజనుల ఆవేదన

## బోరు మరమ్మతులు నిలిచిపోవడంతో కొన్ని నెలలుగా నీటి ఎద్దడి



ములుగు జిల్లా, వెంకటాపురం : లోకల్ గైడ్ (ప్రతినిధి):ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నగంగారం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. గత తొమ్మిది నెలలుగా గ్రామపంచాయతీ బోరు మరమ్మతులకు గురై పనిచేయకపోవడంతో సుమారు 40 ఆదివాసీ కుటుంబాలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడి 6 నెలలు గడిచినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఏప్రిల్ నెలాఖరులో ఈ సమస్యపై మీడియాలో కథనాలు వెలువడడంతో అధికారులు స్పందించి మోటారు మరమ్మతులు చేపట్టారు. అయితే పాత ఎలక్ట్రానిక్ స్టార్టర్ పనిచేయకపోవడంతో బోరు మళ్లీ నిలిచిపోయిందని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు చేతి పంపులు, సమీప చెలిమెలపై ఆధారపడుతూ తాగునీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. గిరిజన సంక్షేమం గురించి ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ, నూటికి నూరు శాతం గిరిజనులు నివసించే గ్రామంలో ఇంతకాలంగా తాగునీటి సమస్య కొనసాగడం దురదృష్టకరమని గ్రామస్తులు మండిపడ్డారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రాస్తారోకో, ధర్నా వంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు గ్రామస్తులు హెచ్చరించారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి గ్రామానికి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు.

## చదరంగం క్రీడాకారులకు ప్రత్యేక శుభవార్త

## చిన్నారి బాలబాలికలకు చదరంగం పోటీల నిర్వహణ

షాద్ నగర్ టౌన్ లెవెల్ మూడవ చదరంగం పోటీలు

పతంజలి యోగ సెంటర్ వేదికగా చదరంగం పోటీల నిర్వహణ




( లోకల్ గైడ్ షాద్ నగర్)చదరంగం అనేది ఒక అద్భుతమైన ఎత్తుకు పైఎత్తులు వేసే ఆట. చదరంగం ఆట ద్వారా మానసిక శక్తి పెరుగుతుందని చాలామంది అభిప్రాయం. అలాంటి మానసిక శక్తి వినిపించే చదరంగం ఆటకు సంబంధించి షాద్ నగర్ లో టౌన్ లెవెల్ మూడవ చదరంగం పోటీలు నిర్వహించనున్నారు.ఈ చదరంగం పోటీలలో 7, 9, 11, 13, 15, 17 సంవత్సరాల వయసుగల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కన గల పతాంజలి యోగా సెంటర్ వేదికగా జూన్ 01వ తేదీ బుధవారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, చదరంగం పోటీలలో పాల్గొని తమ అత్యున్నతమైన ప్రతిభను ప్రదర్శించాలని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ తెలిపారు. అనంతరం గెలిచిన బాలికలందరికి బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని వానరాసి జగన్ తెలిపారు. ఆసక్తికర బాలబాలికలందరూ తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగలరు ఆసక్తి కలిగిన చదరంగ క్రీడాకారులు ఈ ఫోన్ నెంబర్లకు 9346843126,9666723582 ఫోన్ చేసి తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ తెలిపారు.

లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్
బుధవారం - 20 -మే - 2026

# పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

-పుష్పగుచ్ఛం అందించి అభినందించిన మాజీ మున్సిపల్ చైర్మన్..తుమ్మల పాండురంగారెడ్డి



పటాన్ చేరు, మే 29 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పుష్పగుచ్ఛం అందించి వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మంజుల ప్రమోద్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, చౌటకురి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, దాసు యాదవ్, ఐలాపూర్ నర్సింగ్ రావు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుండెపోటుతో ఎస్సీఆర్పీఎస్ నాయకుడు మృతి



లోకల్ గైడ్,శంకర్ పల్లి మండలం, జన్వాడ గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ క్యాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నాయకుడు అంతిగల్ల రాజు (41) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 7 గంటలకు చేతిలో నొప్పి వస్తుందని చెప్పగా వెంటనే శంకర్ పల్లి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు అక్కడినుండి గచ్చిబౌలిలోని కాంటినెంటల్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఉదయం 9 గంటలకు తుది శ్వాస విడిచారు. మృతుడికి కూతురు, కుమారుడు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంతే గల రాజు మృతితో ఆయన కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది. గ్రామంలో ఎవరికి సమస్య వచ్చినా తన సమస్యగా భావించి స్పందించే వారిని, అలాంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరమని గ్రామస్తులు తెలిపారు. అశ్రునయనాల మధ్య మంగళవారం సాయంత్రం ఆయన స్వ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరం : ఐటీడీఏ పీవో బీ రాహుల్

జన్ జాతీయ గరిమ ఉత్సవ్ సందర్భంగా ఐటీడీఏలో మొక్కల నాటకం



భద్రాచలం : లోకల్ గైడ్ (భద్రాద్రి జిల్లా బ్యూరో) :"పచ్చని చెట్లు -- ప్రగతికి మెట్లు" అన్న సూత్రాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఆవరణలో జన్ జాతీయ గరిమ ఉత్సవ్--2026, "జన్ భాగిదారి -- సబ్సే దూర్, సబ్సే పహలే" కార్యక్రమం సందర్భంగా యూనిట్ అధికారులతో కలిసి ఆయన వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత పరిధిలోని 130 గిరిజన గ్రామాల్లో జన్ జాతీయ గరిమ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాల వద్ద అధికారులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపడతారని పేర్కొన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 19 నుంచి 25 వరకు జన్ జాతీయ గరిమ ఉత్సవ్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామాలను సందర్శించి గిరిజనుల సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు చెప్పారు. మనకు ప్రాణవాయువును అందించే చెట్లను పెంచడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని, పచ్చదనం పెరగడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండి అనారోగ్యాలు దరిచేరవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, పీవీటీజీ అధికారి గన్య, ఎస్‌డీసీ ఆనంద్ కుమార్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డీటీఎల్టీఆర్ మణిధర్, ఇల్లందు ఏటీడీవో భారతీదేవి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి కి అగ్రస్థానం





లోకల్ గైడ్' ఖమ్మం'ఇటీవల విడుదలైన టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో సి హెచ్ సాయి దీక్షిత్ 117 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 21 వ ర్యాంక్, కె రిషిత 111 మార్కులతో 27లివ ర్యాంక్ , బి హరిచందన 110 మార్కులతో లి32 వ ర్యాంక్, హర్షవర్ధన్ 112 మార్కులతో 38 వ ర్యాంక్,దేవి వెంకట సాయి 110 మార్కులతో 46 వ ర్యాంక్, 100 ర్యాంక్ ల లోపు 10 మంది విద్యార్థులు, 1000 ర్యాంక్ ల లోపు 16 మంది సాధించి త్రివేణి ని మరొక్కసారి అగ్రపధాన నిలిపారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించడం త్రివేణి విద్యార్థులకు అలవాటని, అది సాధారణంగా జరిగే విషయమేనని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని అన్నారు. విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికా బోధనతో పాటు,ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలన ఈ ర్యాంకులు సాధించడం జరిగిందని,దీని పట్ల త్రివేణి యాజమాన్యానికి ,ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి భూముల వివాదంలో రైతులకు హై కోర్టు లో ఊరట



ఖమ్మం జిల్లా,కారేపల్లి : లోకల్ గైడ్, మే 19 : ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలో గల ఉసిరికాయలపల్లి రెవెన్యూ గ్రామ రైతులకు తెలంగాణ హైకోర్టు కీలక ఊరటనిచ్చింది. తమ వ్యవసాయ భూములపై హక్కులు కలిగిన రైతులను చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టవద్దని కోర్టు స్పష్టం చేసింది. రైతుల వాదన ప్రకారం.. తమ పేర్లతో పట్టాదార్ పాస్ బుక్స్, రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ ఓఆర్ ) పత్రాలు కలిగి ఉన్న భూములను సరైన భూసేకరణ ప్రక్రియ లేకుండానే స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్ చొరవతో రైతులు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా "భూమి స్వాధీనం, పునరావాసం, పునరుద్ధరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం- 2013" ప్రకారం భూసేకరణ చేయకుండా రైతుల భూముల్లో జోక్యం చేసుకోవడం చట్ట విరుద్ధమని కోర్టులో వాదనలు వినిపించబడ్డాయి. మరోవైపు సింగరేణి సంస్థ తమ భూములను రక్షించుకునేందుకు మాత్రమే ఫెన్సింగ్ పనులు చేపడుతున్నామని కోర్టుకు తెలిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ అవసరమని పేర్కొంటూ ప్రతివాదులు కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను 22 జూన్ 2026కు వాయిదా వేసింది. అంతవరకు చట్ట ప్రకారం తప్ప రైతులను వారి భూముల నుండి బలవంతంగా వెళ్లగొట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను స్థానిక రైతులు, ప్రజా సంఘాలు భూముల హక్కుల పరిరక్షణలో కీలక నిర్ణయంగా అభివర్ణిస్తున్నాయి.

# యువత కోసం ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ'




(లోకల్ గైడ్' ఖమ్మం)ఖమ్మం: "ప్రజా పాలన - 99 రోజుల ప్రగతి ప్రణాళిక" మరియు యువజన క్రీడా వారోత్సవాలలో భాగంగా యువత కోసం నిర్వహించిన ప్రత్యేక ఆన్‌లైన్ అవగాహన కార్యక్రమం విజయవంతంగా పూర్తైనట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో యువత



పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై అవగాహన పొందారు. కార్యక్రమంలో 1) వివిధ రకాల నైపుణ్య శిక్షణ కోర్సులు, 2)క్రీడా విశ్వవిద్యాలయం3)నైపుణ్య విశ్వవిద్యాలయం మరియు 4)భారత ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియపై నిపుణులు సమగ్రంగా వివరించారు.యువత తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వక్తలు సూచించారు.కార్యక్రమాన్ని యూట్యూబ్ లైవ్ ద్వారా జిల్లా యువత ఆసక్తిగా వీక్షించారు. ఇట్లుజిల్లా యువజన మరియు క్రీడల అధికారి, ఖమ్మం.

# తీవ్ర శ్వాస సమస్యతో వచ్చిన మహిళకు అత్యాధునిక


గుండె చికిత్స

ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే గుండెలో 3 సెం.మీ రంధ్రానికి విజయవంతమైన చికిత్స




హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే19(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్, తీవ్ర శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట వంటి సమస్యలతో బాధపడుతున్న 38 ఏళ్ల మహిళకు వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అత్యాధునిక గుండె చికిత్స ద్వారా కొత్త జీవం ప్రసాదించారు.సమగ్ర వైద్య పరీక్షల్లో ఆమె గుండెలో సుమారు 3 సెం.మీ పరిమాణంలో ఉన్న పెద్ద ఏట్రియల్ సెప్టల్ డిఫెక్ట్ (ఘూణ) --- అంటే గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.ఈ సమస్యకు ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే ఆధునిక ఘూణ డివైస్ క్లోజర్ విధానం ద్వారా విజయవంతంగా చికిత్స అందించారు.ఈ ప్రక్రియను వరంగల్ మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. సంతోష్ మోదాని నేతృత్వంలోని కార్డియాలజీ బృందం విజయవంతంగా నిర్వహించింది.కాథెటర్ ఆధారిత సాంకేతికతతో ప్రత్యేక డివైస్‌ను గుండె వరకు తీసుకెళ్లి రంధ్రాన్ని శాశ్వతంగా మూసివేశారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకపోవడంతో రోగి వేగంగాకోలుకుంటున్నారని, వారం రోజుల్లోనే సాధారణ జీవితానికి తిరిగి చేరుకునే అవకాశముందని వైద్యులు తెలిపారు.వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌లో ఇదే తొలి విజయవంతమైన ఘూణ డివైస్ క్లోజర్ కేసు కావడం విశేషమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఈ విజయంతో ప్రాంతీయ ప్రజలకు అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ సేవలను అందించడంలో మెడికవర్ హాస్పిటల్ మరో ముందడుగు వేసిందన్నారు.ఈ సందర్భంగా డా. సంతోష్ మోదాని మాట్లాడుతూ, "సరైన రోగులలో ఘూణ డివైస్ క్లోజర్ ఓపెన్ హార్ట్ సర్జరీకి ఉత్తమ ప్రత్యామ్నాయం. ఈ విధానంతో తక్కువ నొప్పి, తక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సిన అవసరం, త్వరితగతిన కోలుకునే అవకాశం వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయి" అని తెలిపారు.

# హేరంబ గణపతి విగ్రహ దాతగా ఎడుమ్యకల సాత్మరం



బెజ్జంకి (లోకల్ గైడ్) మే 19:వడ్లూరు గ్రామంలోని శ్రీ ప్రత్యంగిరా సమేత స్వయంభూ కాల భైరవ స్వామి దేవస్థానంలో ప్రతిష్టించనున్న హేరంబ గణపతి విగ్రహానికి బేగంపేట్ గ్రామానికి చెందిన ఏడుమ్యాకల సాత్మరాము గారు దాతగా ముందుకు వచ్చారు. కరీంనగర్‌లో వినాయక మెకానిక్ షాప్ నిర్వహిస్తున్న ఆయన రూ.1,20,116 వ్యయంతో ఈ విగ్రహాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు సాత్మరం గారిని అభినందించి, వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ కాలభైరవ స్వామి అనుగ్రహం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామ భక్తులు కూడా దాత కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎఫ్ ఏ సి వరిని క్షుణ్ణంగా శుభ్రపరిచి కొనుగోలు చేయాలి -రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. చంద్రారెడ్డి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ఎఫ్ ఏ సి వరిని శుభ్రపరిచి కొనుగోలు చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. చంద్రారెడ్డి సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఇబ్రహీంపట్నం రాయపోల్‌లోని పిపిసి కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ వరి



కొనుగోలు పై ఎలాంటి సందేహాలు వద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. పరికరంలో తరిపోలును తనిఖీ చేశారు. తదుపరిగా ఎఫ్ఏసి వరిని క్షుణ్ణంగా శుభ్రపరిచి కొనుగోలు చేయాలని సూచించారు. వరి తరలింపు కోసం రవాణా సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని పిపిసి ఇన్‌చార్జ్‌కు సూచించారు. వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు రాకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు విషయాలు అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి వారికి వివరించారు.

# గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్ ' ఖమ్మంఅండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ల పనులు నాణ్యతతో పూర్తి చేయాలిమోడల్ సోలార్ విలేజ్‌లలో రెండు నెలల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు పూర్తి చేయాలిసబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలిగిరిజన ప్రాంతాలు, మిగిలిన హాబిటేషన్లకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలివిద్యుత్ శాఖ పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ఖమ్మం, జిల్లాలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో విద్యుత్ శాఖ పనుల పురోగతిపై టీజీఎన్‌పీడీసీఎల్, టీజీ రెడ్‌కో అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రత్యేకంగా గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందుబాటు లోకి రావాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. మిగిలిన అన్ని హాబిటేషన్లు, గృహాలకు వంద శాతం విద్యుత్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలను ప్రత్యక్షంగా సందర్శించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 52 అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని అత్యంత త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ లైన్ల పనులను అత్యుత్తమ నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వంద మీటర్లను ఒక బ్లాక్‌గా గుర్తిస్తూ భవిష్యత్తులో నిర్వహణ, మరమ్మత్తులు అవసరమైన సమయంలో ఖచ్చితమైన ప్రాంతాన్ని సులభంగా గుర్తించే విధంగా వ్యవస్థ రూపొందించాలని సూచించారు.జిల్లాలో విద్యుత్ స్తంభాలపై కేబుల్, నెట్ లైన్లు ఉండటం వల్ల అంతరాయాలు కలగకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. మధిర పట్టణంలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా కేబుల్, ఇంటర్నెట్ సేవల సంస్థలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. విద్యుత్ లైన్లతో పాటు కేబుల్, నెట్ లైన్లను కూడా భూగర్భంలో ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.భవిష్యత్తులో మున్సిపల్, త్రాగునీటి, తదితర శాఖల పనుల సమయంలో భూగర్భ విద్యుత్ లైన్లు దెబ్బతినకుండా స్పష్టమైన సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రత్యేక అండర్‌గ్రౌండ్ కంపార్ట్‌మెంట్ కేటాయింపు సాధ్యతను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాలకు సరిపడేలా సబ్‌స్టేషన్ మౌలిక వసతులను నవీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్‌స్టేషన్ నిర్మాణాలకు సంబంధించిన భూసమస్యలను అత్యంత త్వరగా పరిష్కరించాలని, ప్రతి సబ్‌స్టేషన్ పనిని వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.సాంకేతికంగా అనుకూలమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని, అవసరమైన అంచనాలు సక్రమంగా పూర్తి చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద రెండు చోట్ల ఒక మెగావాట్ సోలార్ ప్రాజెక్టులు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఒక ప్రాజెక్టు పూర్తయిందని, రెండవ ప్రాజెక్టు పనులు ఈ నెలాఖరులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.మోడల్ సోలార్ విలేజ్ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో బోనకల్ మండలంలోని 22 గ్రామాలు ఉన్నాయని చెప్పారు. గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల ఇళ్లలో 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఇంటి ద్వారా సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ప్రజలకు నెలకు 300 నుండి 400 రూపాయల వరకు ఆదాయం లభించడంతో పాటు ఉచిత విద్యుత్ ప్రయోజనం కూడా అందుతుందని వివరించారు.మోడల్ సోలార్ విలేజ్‌లలో వ్యక్తిగత గృహాలు, ప్రభుత్వ సంస్థలు కలిపి మొత్తం 9 వేల 418 నిర్మాణాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటును వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 27 గ్రామాల్లో




మొత్తం 4,371 మంది రైతులకు సోలార్ పంప్‌సెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. టీజీ రెడ్‌కో పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ శ్రీనివాస చారి, టెక్నికల్ డిఈ బాబురావు, డిఈలు రామారావు, నాగేశ్వర రావు, రమేష్, భద్రుపవర్, శ్రీనివాస రావు, రెడ్కో జి.ఎం. అజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
తెలంగాణ ఆంధ్రప్రదేశ్
బుధవారం - 20 -మే - 2026

# నడకకు కొత్తజీవం.. తేలికగా తుంటి మార్పిడి

తుంటి నొప్పితో నడవలేని స్థితిలో ఉన్న రోగులకు మందులు పనిచేయని పరిస్థితిలో చివరి అవకాశం హిప్ రీప్లేస్‌మెంటే! అయితే ఒకప్పుడు హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అంటే చాలామంది భయపడేవారు. కారణం పెద్ద కోత, తీవ్రమైన నొప్పి, అధిక రక్తస్రావం, వారాల తరబడి దవాఖానలో గడపడం, నెలల తరబడి విశ్రాంతి. ఇవన్నీ రోగిని కంగారుపెట్టేవి. అంతేకాదు కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్లు కూడా తలెత్తేవి.కానీ, గత 10-15 సంవత్సరాల్లో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ (టీహెచ్‌ఆర్) పద్ధతి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. దీనివల్ల రోగి వేగవంతంగా కోలుకునే వెసులుబాటు ఏర్పడింది. అంతేకాకుండా, చిన్నకోత, తకువ నొప్పి, సుమారు 25-30 సంవత్సరాలపాటు మన్నికగా ఉండే ఇంప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంతో మోకాళ్లు, నడుము నొప్పులతో బాధపడుతూ జీవన నాణ్యత కోల్పోయినవేలాది మంది రోగులు మరోసారి చురుకైన జీవితాన్ని అందుకోగలుగుతున్నారు. అయితే హిప్ రీప్లేస్‌మెంట్‌లోవచ్చిన ఆధునిక పద్ధతులు, వాటి వల్ల కలిగే లాభాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

పాత పద్ధతుల్లో జరిపే తుంటి శస్త్రచికిత్సలో.. కండరాలను లోతుగా కోయాల్సి వచ్చేది. దీనివల్ల రక్తస్రావం అధికంగా ఉండేది. తీవ్రమైన నొప్పి బాధించేది. కానీ, ఇప్పుడు ముందువైపు నుంచి కండరాల మధ్యలోనే శస్త్రచికిత్స (అంటీరియర్ అప్రోచ్) చేయడం వల్ల కండరాలు ఎక్కువగా దెబ్బతినకుండా ఉంటాయి. రక్తస్రావం తక్కువే! అంతేకాకుండా నొప్పి కూడా తక్కువగానే ఉండటం వల్ల రోగులు త్వరగా కోలుకుంటారు. కొంతమంది రోగులు 1-2 వారాల్లోనే ఎలాంటి సపోర్ట్ లేకుండా నడవగలుగుతున్నారు.



## మినిమల్లి ఇన్వేసివ్ సర్జరీ (ఎంఐఎస్)

గతంలో అయితే 10-12 అంగుళాల కోతలు పెట్టాల్సి వచ్చేది. ఎంఐఎస్ పద్ధతి ద్వారా ఇప్పుడు కేవలం 3 నుంచి 5 అంగుళాల చిన్నపాటి కోతలతోనే సర్జరీ పూర్తి చేస్తున్నారు. ఫలితంగా రక్తస్రావం తగ్గి, గాయం త్వరగా మానిపోవడంతో పాటు దవాఖానలో గడపాల్సిన రోజులు కూడా తగ్గుతున్నాయి.

## ఈఆర్‌ఏఎస్ ప్రొటోకాల్స్

ఎన్ హాన్స్‌డ్ రికవరీ ఆఫ్టర్ సర్జరీ విధానంలో శస్త్రచికిత్సకు ముందే రోగికి అవగాహన కల్పించడం, ఎకువసేపు ఉపవాసం లేకుండా చూసుకోవడం, సర్జరీ తర్వాత త్వరగా నడక ప్రారంభించడం వంటి చర్యలు ఉంటాయి. గతంలో 4-5 రోజులు దవాఖానలో ఉండాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు చాలామంది రోగులు ఒకే రోజులో లేదా ఒక రాత్రిలోనే దవాఖాన నుంచి డిశ్చార్జ్ అవుతున్నారు. కొంతమంది రోగులకు శస్త్రచికిత్స చేసిన 4-8 గంటల్లోనే ఇంటికి పంపించే స్థాయికి వైద్యరంగం చేరుకుంది. దీనినే ఔట్‌పేషెంట్ హిప్ రీప్లేస్‌మెంట్ అని వ్యవహరిస్తున్నారు. శస్త్రచికిత్స సమయంలోనే ఎక్స్ రే లేదా ఫ్లోరోసోపీ ద్వారా కప్ పొజిషన్, కాలి పొడవు, జాయింట్ స్థిరత్వం సరిగ్గా ఉన్నాయా లేదా అనేది వైద్యులు చెక్ చేస్తున్నారు.

కంప్యూటర్ అసిస్టెడ్ సర్జరీ: సెన్సర్లు, డిజిటల్ మానిటర్ల సహాయంతో ఇంప్లాంట్‌ను కచ్చితమైన కోణంలో అమర్చే విధానం అభివృద్ధి చెందింది. దీంతో జాయింట్ డిస్‌లొకేషన్ ప్రమాదం తగ్గుతున్నది.

3డీ ప్రీ-ఆపరేటివ్ ప్లానింగ్: రోగి తుంటికి సంబంధించిన సీటీ సాన్ లేదా ఎక్స్-రే ఆధారంగా 3డీ మాడల్ తయారు చేసి, ముందుగానే ఇంప్లాంట్ పరిమాణం, పొజిషన్ ప్లాన్ చేస్తున్నారు.

## రోబోటిక్ హిప్ రీప్లేస్‌మెంట్

రోబోటిక్ సర్జరీ అనేది ఇప్పుడు హిప్ రీప్లేస్‌మెంట్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నది. రోబో సహాయంతో ఇంప్లాంట్‌ను అత్యంత కచ్చితంగా అమర్చగలుగుతున్నారు. వైద్య, ఆరోగ్యరంగ అధ్యయనాల ప్రకారం, సాధారణ పద్ధతిలో 70-80 శాతం కచ్చితత్వం ఉంటే, రోబోటిక్ విధానంలో ఇది 95 శాతం కంటే ఎక్కువగా ఉంటున్నది.

## అత్యాధునిక ఇంప్లాంట్లు

సిమెంట్ లెస్ ఫిక్సేషన్: టైటానియం పూతతో తయారైన ఇంప్లాంట్లలో ఎముక సహజంగా పెరిగి కలిసిపోతుంది. యువకులు, చురుకైన జీవితం గడిపేవారికి ఇవి ఎకువకాలం మన్నుతాయి.

షార్ట్ స్టెమ్స్: ఎముకను ఎకువగా కాపాడే ఈ పద్ధతి భవిష్యత్తులో అవసరమైతే రివిజన్ సర్జరీని సులభతరం చేస్తుంది.

డ్యుయల్ మొబిలిటీ కప్స్: కప్‌లో కప్ తరహా డిజైన్‌తో ఉండే ఈ ఇంప్లాంట్లు డిస్‌లొకేషన్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి.

3డీ ప్రింటెడ్ కస్టమ్ ఇంప్లాంట్లు: 3డీ ప్రింటెడ్ కస్టమ్ ఇంప్లాంట్లు అంటే ఎముక నష్టం ఎకువగా ఉన్న రోగులకు లేదా ప్రత్యేక శరీర నిర్మాణం ఉన్నవారికి వ్యక్తిగతంగా సరిపోయే ఇంప్లాంట్లు తయారు చేస్తున్నారు.

మన్నిక పెంచిన కొత్త బేరింగ్స్

హిప్ జాయింట్‌లో బాల్, సాకెట్ మధ్య రాపిడి తకువగా ఉండటం చాలా ముఖ్యం. ఆధునిక హైలీ క్రాస్ లింక్డ్ పాలిథిలీన్, విటమిన్ ఇ టెక్నాలజీ వల్ల ఇంప్లాంట్ల మన్నిక గణనీయంగా పెరిగింది. ఇప్పుడు 30 సంవత్సరాల పాటు పనిచేసే హిప్ ఇంప్లాంట్లు అందుబాటులో ఉన్నాయి.

## నొప్పి నియంత్రణలో విప్లవం

మల్టీమాడల్ అనల్జీసియా అంటే భారీ మోతాదులో నొప్పి మందులు కాకుండా, పలు రకాల మందులను కలిపి ఇవ్వడం. దీనివల్ల నొప్పి నియంత్రణ మెరుగుపడుతున్నది. మత్తు మందుల వినియోగం 50-80 శాతం వరకు తగ్గింది.

పెంగ్ నర్వ్ బ్లాక్: అల్ట్రాసౌండ్ సహాయంతో ఇచ్చే ప్రత్యేక నర్వ్ బ్లాక్ వల్ల కాళ్ల బలం తగ్గకుండా నొప్పి నియంత్రణ సాధ్యమవుతున్నది. దీంతో శస్త్రచికిత్స జరిగిన కొన్ని గంటల్లోనే రోగి నడవగలుగుతున్నాడు.

ట్రానెక్సామిక్ యాసిడ్ (టీఎక్‌ఏ): రక్తస్రావాన్ని తగ్గించే ఈ ఔషధం వల్ల రక్త మార్పిడి అవసరం 20 శాతం నుంచి 1 శాతం కంటే కూడా తకువకు పడిపోయింది.

ప్రీహ్యాబ్, డిజిటల్ ఫిజియోథెరపీ: సర్జరీకి ముందే వ్యాయామాలు చేయించడం, మొబైల్ యాప్స్, వేరబుల్ సెన్సర్ల ద్వారా ఇంటి నుంచే ఫిజియోథెరపీ మార్గదర్శకాలు ఇవ్వడం ఇప్పుడు సర్వసాధారణమైంది.

## పాటించాల్సిన జాగ్రత్తలు

హిప్ రీప్లేస్‌మెంట్ తర్వాత మొదటి 6-12 వారాలు అత్యంత కీలకం. ఈ సమయంలో పలు జాగ్రత్తలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

## వాటిలో ముఖ్యమైనవి..

సర్జరీ జరిగిన రోజే వైద్యుల సూచనలతో నడక ప్రారంభించాలి.

ప్రతిరోజూ ఫిజియోథెరపీ వ్యాయామాలు చేయాలి.

నిద్రపోయేటప్పుడు కాళ్ల మధ్య దిండు పెట్టుకోవాలి.

ఎత్తయిన కుర్చీలు, రైజ్డ్ టాయిలెట్ సీట్లు ఉపయోగించాలి.

రక్తగడ్డలు ఏర్పడకుండా వైద్యులు ఇచ్చిన మందులు క్రమం తప్పకుండా వాడాలి.

జ్వరం, కాలి నొప్పి, గాయం నుంచి నీరు కారడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

చేయకూడనివి

ఆపరేషన్ చేసిన కాలుపై ఒకసారిగా బరువు మోపకూడదు.

నేలపై ఉన్న వస్తువులు వంగి తీసుకోకూడదు.

కాళ్లు ఒకదానిపై ఒకటి వేసుకుని కూర్చోకూడదు.

ఎత్తు తక్కువగా ఉండే సోఫాలు, కుర్చీలు ఉపయోగించకూడదు.

వైద్యుల అనుమతి లేకుండా వాహనం నడపకూడదు.

పరుగు, జంపింగ్, హై ఇంపాక్ట్ క్రీడలు ఆడకూడదు.

బరువు పెరగకుండా జాగ్రత్త పడాలి.

మూడు నెలల తర్వాత చాలామంది రోగులు సాధారణ జీవితానికి చేరుకుంటారు. సైక్లింగ్, ఈత, గోల్ఫ్, హైకింగ్, తేలికపాటి వ్యాయామాలు చేయవచ్చు. అయితే తుంటిపై అధిక ఒత్తిడి పడే యోగా భంగిమలకు, అలసట, వేగంతో కూడుకున్న క్రీడలకు దూరంగా ఉండటం మంచిది.

# మిక్స్‌డ్ వర్కవుట్లు మరింత మేలు

ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం ఎంత వ్యాయామం చేశాం అన్నది కాదు.. ఎలాంటి వ్యాయామాలు చేశాం అన్నదే ముఖ్యమే అని తాజా పరిశోధనలు చెబుతున్నాయి. రోజూ ఒకే వ్యాయామం చేస్తే సరిపోతుంది అనే అభిప్రాయాన్ని ఈ పరిశోధనలు తప్పుబడుతున్నాయి. శరీరాన్ని ఒకే విధంగా కాకుండా విభిన్నంగా కదిలించడం వల్ల గుండె నుంచి మెదడు వరకు అన్ని అవయవాలు చురుకుగా పనిచేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ముఖ్యంగా మిక్స్‌డ్ వ్యాయామాలు చేసే వారిలో ఆయుష్షు పెరగడం, ఒత్తిడి తగ్గడం, ఇమ్యూనిటీ మెరుగుపడటం లాంటి ప్రయోజనాలు కనిపించాయని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ చేసిన ఈ పరిశోధనలో 1,11,000 మందికి పైగా వ్యక్తుల ఆరోగ్య, వ్యాయామ అలవాట్లను 30 సంవత్సరాలకు పైగా పరిశీలించారు. ఇందులో ఒకే రకమైన వ్యాయామం చేసే వారితో పోలిస్తే, విభిన్న రకాల వర్కవుట్లు చేసే వారిలో ముందస్తు మరణాల ప్రమాదం 19% వరకు తక్కువగా కనిపించింది. గుండె జబ్బుల వల్ల మరణాల ప్రమాదం 22% తగ్గింది. క్యాన్సర్ కారణంగా మరణించే ప్రమాదం 15% వరకు తక్కువగా కనిపించింది. ఒకే వ్యాయామాన్ని ప్రతిరోజూ చేయడం కాకుండా వివిధ రకాల శారీరక చలనాలను కలిపి చేయడమే మిక్స్‌డ్ ఎక్సర్‌సైజ్. ఉదాహరణకు... వాకింగ్, యోగా, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, సైక్లింగ్, మెట్లు ఎక్కడం, గార్డెనింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్ లాంటివి మార్చి మార్చి చేయడం వల్ల శరీరంలోని వేర్వేరు వ్యవస్థలు చురుకుగా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇందులో వేగమైన నడక (బ్రిస్క్ వాకింగ్), మెట్లు ఎక్కడం, టెన్నిస్ వంటి రాకెట్ ఆటలు, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేసినవారిలో మరణాల ప్రమాదం గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. విభిన్నమైన వర్కవుట్లు ప్రయత్నించినవారు మంచి ఫలితాలు పొందవచ్చు అన్నమాట.



# ప్రపంచ ఏఐ దిగ్గజంగా టీసీఎస్

- 130 కీలక క్లయింట్ కంపెనీలతో డీల్స్
- 2.7 లక్షల మంది ఏఐ నిపుణులతో సిద్ధం
- 'బిల్డ్--పార్ట్‌నర్--అక్వైర్' వ్యూహంతో విస్తరణ
- గ్లోబల్ లీడర్‌గా అవతరించడమే లక్ష్యం
- వార్షిక నివేదికలో సీఈవో, ఎండీ కృతివాసన్ వ్యాఖ్యలు




న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత టెక్నాలజీ సేవల సంస్థగా అవతరించడమే టీసీఎస్ లక్ష్యమని ఆ కంపెనీ సీఈవో, ఎండీ కె.కృతివాసన్ తెలిపారు. 2025--26 వార్షిక నివేదికలో షేర్‌హోల్డర్లను ఉద్దేశించి రాసిన లేఖలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. వ్యాపార సంస్థల్లో ఏఐ వినియోగానికి 2025--26 ఆర్థిక సంవత్సరం ఒక 'కీలక మలుపు' గా నిలిచిందన్నారు. క్లయింట్లు ఏఐని ప్రయోగాత్మక దశ నుంచి పూర్తిస్థాయి అమలువైపు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.

## టాప్ క్లయింట్ల ఫస్ట్ ఛాయిస్

"ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సేవల సంస్థగా అవతరించడమే టీసీఎస్ లక్ష్యం. ఏటా 50 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయం అందించే 139 మంది కీలక క్లయింట్లలో ఇప్పటికే 130 మంది ఏఐ ప్రాజెక్టుల కోసం టీసీఎస్‌ను భాగస్వామిగా ఎంపిక చేసుకోవడం మా వ్యూహానికి దక్కిన విజయానికి నిదర్శనం' అని కృతివాసన్ తెలిపారు. మౌలిక సదుపాయాల నుంచి ఇంటెలిజెన్స్ వరకు పూర్తి స్థాయి (ఫుల్--స్టాక్) ఏఐ సేవలను అందించే సంస్థగా టీసీఎస్‌ను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

2.7 లక్షల మందికి ఏఐ శిక్షణ

భారీ సాంకేతిక మార్పులకు అనుగుణంగా టీసీఎస్ ఉద్యోగులకు పెద్దఎత్తున శిక్షణ ఇస్తోందని కృతివాసన్ తెలిపారు. ప్రస్తుతం 2.7 లక్షల మందికి పైగా ఉద్యోగులు ఏఐలో అత్యాధునిక నైపుణ్యాలు సాధించారని, గత ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య మూడు రెట్లు పెరిగిందన్నారు.

## డిజిటల్ సేవల్లో చెరగని ముద్ర

భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతంలో టీసీఎస్ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ ఈ--మార్కెట్‌ప్లేస్ (జీఈఎం)ను ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఈ--కామర్స్ వేదికగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ వేదిక ద్వారా జరిగిన కొనుగోళ్ల విలువ రూ.5 లక్షల కోట్లను దాటిందన్నారు. ఎస్‌బీఐ 'యోనో 2.0'ను పది భాషల్లో 20 కోట్ల మందికి సేవలు అందించేలా అప్‌గ్రేడ్ చేశామన్నారు. కోటికి పైగా ఈ--పాస్‌పోర్టుల జారీ, ఆర్బీఐ కోసం 250 టీబీ డేటాను విశ్లేషించగల మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటు వంటి మైలురాళ్లను ఆయన వివరించారు.

## వ్యూహాత్మక కొనుగోళ్లు, లక్ష్యాలు

ఏఐ ఎకోసిస్టమ్‌లో 'బిల్డ్--పార్ట్‌నర్--అక్వైర్' వ్యూహాన్ని అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా అమెరికాకు చెందిన లిస్ట్‌ఎంగేజ్, కోస్టల్ క్లౌడ్ సంస్థలను కొనుగోలు చేశామని తెలిపారు. దీంతో గ్లోబల్ సేల్స్‌ఫోర్స్ కన్సల్టెంట్లలో టీసీఎస్ టాప్--5లో నిలిచిందన్నారు. అలాగే టీపీజీ భాగస్వామ్యంతో 'హైపర్‌వాల్ట్' ఏఐ మౌలిక సదుపాయాల వ్యాపారాన్ని ప్రారంభించామని, భారత్‌లో 1 గిగావాట్ (జీడబ్ల్యూ) సామర్థ్యం గల డేటా సెంటర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు.

## మేధోపరమైన మౌలిక సదుపాయంగా కృత్రిమ మేధ

కృత్రిమ మేధ (ఏఐ) ఇకపై కేవలం సాంకేతిక పరిజ్ఞానంలో ఒక భాగం మాత్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా వ్యాపార సంస్థల నిర్వహణకు 'మేధోపరమైన మౌలిక సదుపాయం' గా మారుతోందని టీసీఎస్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ వార్షిక నివేదికలో షేర్‌హోల్డర్లను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'హ్యూమన్ ప్లస్ ఏఐ' ఆపరేటింగ్ మోడల్ అమలును టీసీఎస్ మరింత విస్తరించిందన్నారు. ఏఐ సేవల ద్వారా వార్షిక ప్రాతిపదికన 2.3 బిలియన్ డాలర్లు (సుమారు రూ.19,320 కోట్లు), క్లౌడ్, డేటా, సైబర్ భద్రత వంటి న్యూ--ఏజ్ సేవల ద్వారా 11.5 బిలియన్ డాలర్లు (సుమారు రూ.96,600 కోట్లు) ఆదాయం ఆర్జించినట్లు పేర్కొన్నారు. భారత్‌లో తొలి ఏఐ కేంద్రీకృత డేటా సెంటర్: సురక్షితమైన, స్థిరమైన, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మౌలిక సదుపాయాల ఏర్పాటుపై భవిష్యత్ వ్యూహాన్ని కేంద్రీకరిస్తున్నట్లు చంద్రశేఖరన్ వెల్లడించారు. ఇందులో భాగంగా భారత్‌లో మొట్టమొదటి 'ఏఐ కేంద్రీకృత డేటా సెంటర్' ను నిర్మించేందుకు టీసీఎస్ ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఇది 160 కిలోవాట్ల (కేడబ్ల్యూ) కంటే ఎక్కువ ర్యాక్ డెన్సిటీతో అత్యంత శక్తివంతంగా ఉంటుందన్నారు. అలాగే వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక 'ఏఐ ఆపరేటింగ్ సిస్టమ్'ను అభివృద్ధి చేసి, 'ఏజెంటిక్ ఏఐ' సొల్యూషన్స్ అమలును వేగవంతం చేయడం కంపెనీ ప్రధాన ప్రాధాన్యాల్లో ఒకటిగా ఉంటుందన్నారు. జోరుగా లాభాలు.. నిలకడగా నియామకాలు: గత ఆర్థిక సంవత్సరపు(2025--26) ఫలితాలను విశ్లేస్తూ కంపెనీ వృద్ధి బాటలో పయనిస్తోందని చంద్రశేఖరన్ ధీమా వ్యక్తం చేశారు. మార్చి త్రైమాసికంలో టీసీఎస్ నికరలాభం 12.22 శాతం వృద్ధితో రూ.13,718 కోట్లకు చేరుకోగా, 2025--26 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం లాభం రూ.49,210 కోట్లుగా నమోదైంది. గత రెండు త్రైమాసికాల్లో ఉద్యోగుల సంఖ్యలో తగ్గుదల కనిపించినప్పటికీ, ఈ ఏడాది మార్చి త్రైమాసికంలో కొత్తగా 2,356 మందిని నియమించుకున్నామని తెలిపారు. దీంతో 2026 మార్చి 31 నాటికి సంస్థలోని మొత్తం ఉద్యోగుల సంఖ్య 5,84,519 కి చేరింది.

కొత్త డీల్స్: గడిచిన మూడు నెలల్లోనే టీసీఎస్ 12 బిలియన్ డాలర్ల విలువైన కొత్త ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇందులో ఉత్తర అమెరికా, బ్యాంకింగ్ (బీఎఫ్ఎస్ఐ) రంగాలు కీలక పాత్ర పోషించాయి.

## భవిష్యత్తు వ్యూహాలపై ఫోకస్

భవిష్యత్తులో నాలుగు ప్రధాన వ్యూహాలపై దృష్టి సారించనున్నట్లు కృతివాసన్ వెల్లడించారు. వివిధ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ఏఐ వ్యవస్థల నిర్మాణంతో పాటు, భారత్‌లో తొలి 'హై--డెన్సిటీ ఏఐ డేటా సెంటర్'ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే 3,600 భాగస్వామ్యాల సహకారంతో 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టు ఇంటెలిజెన్స్' సేవలను మరింత బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. దేశీయ డేటా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సురక్షితమైన, స్థిరమైన, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మౌలిక సదుపాయాల ఏర్పాటే తమ లక్ష్యమన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\